# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 2 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో ముఖ్యమంత్రితో చమర్తి



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** శనివారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలం నందు నందమూరి తారక రామారావు విగ్రహం ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి . మరియు అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు బిసి జనార్దన్ రెడ్డి తో కలసి విగ్రహ ఆవిష్కరణలో రాజంపేట అన్నమయ్య టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు.

# 2027 నాటికి పోలవరం పూర్తి



- 5 ఏళ్లలో 10 లక్షల కోట్లు అప్పు
- విశాఖ స్టీల్ కు రూ.11400 కోట్లు నిధులు
- ఏడాదికి పింఛన్లకు రూ.32,520 కోట్లు ఖర్చు
- జూన్ లోపు తల్లికి వందనం
- రాష్ట్రానికి 6లక్షల 80వేల కోట్లు పెట్టుబడులు
- కడప, కర్నూల్ లో పారిశ్రామిక వాడలు
- ఆర్టీసి బస్సులను ఈవి బస్సులుగా మారుస్తాం
- ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం నాడు రాయచోటి నియోజక వర్గం సంబేపల్లె మండలంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. గత 5 సంవత్సరాల కాలంలో పోలవరాన్ని గోదావరిలో ముంచేశారన్నారు. అంతే కాకుండా డ్రయా ఫ్రమ్ నాశనం చేశారని ప్రస్తుతం మిగతా 2లో





## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు

- -760 గ్రామాలకు వెలిగల్లు నీళ్లు
- -రూ .15 కోట్లతో 300 బోర్లు, మోటార్లు ఏర్పాటు
- -రూ.40 కోట్లతో ఆరు మండలాల్లో సిమెంటు రోడ్లు
- -బిసి హాస్టళ్లకు రూ.14 కోట్లు నిధులు విడుదల
- -ప్రజా వేదిక సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లులాగా కూటమి ప్రభుత్వం ముందుకు



పోతున్నదని రాష్ట్ర రవాణా, యువజన, కీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో వెనుకబడిన నియోజక వర్గం ఎదైనా ఉందంటే అది రాయచోటి నియోజక వర్గం అని తెలిపారు. ఈ నియోజక వర్గంలో తాగునీటి సమస్య అధికంగా ఉందన్నారు. రాయచోటి నియోజక వర్గంలో తాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు రూ.15 కోట్లతో సుమారుగా 300 బోర్లు వేసి వాటికి మోటార్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య తీర్చడం జరిగిందన్నారు. రూ.40 కోట్లతో ఆరు మండలాల్లో సిమెంటు రోడ్లు వేయడం జరుగు తుందన్నారు. అంతే కాకుండా ప్రతి నెల 30వ తేదీన పింఛన్లు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రెండు, మూడు నెలల్లో 16500 డిఎస్సీ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మందికి ఉచితంగా 3 సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు

### - ఒకరు మృతి, 6 మందికి గాయాలు



వివరాలు 2లో





## మిట్స్ ఏఐ,ఎంఎల్ విభాగం వారిచే మూడురోజుల వర్క్ షాప్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు వెబ్ మరియు మొబైల్ యాప్ డెవలప్‌మెంట్ : బేసిక్స్ నుండి డిప్లాయ్‌మెంట్ వరకు అను అంశంపై మూడు రోజుల పాటు వర్క్ షాప్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన ఆసరా ఐటీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడులో పనిచేసే స్టాక్ డెవలపర్లు సి.శరత్ సాయి మరియు జి.శరత్ గౌడలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.శరత్ సాయి మాట్లాడుతూ యాప్ డెవలప్‌మెంట్ కోసం ప్రాథమిక సెటప్ పై విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ప్రోగ్రామింగుపై పట్టు సాధించాలని,ముక్యంగా వెబ్ డెవలప్మెంటుపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు.(హెచ్.టి.ఏం.ఎల్ మరియు సి.ఎస్.ఎస్) మరియు జావాస్క్రిప్ట్‌లను ఉపయోగించి చిన్నచిన్న ప్రాజెక్టులను ఎలా తయారు చేయాలో వివరించారు.ముఖ్యంగా యాప్ డెవలప్మెంటులో విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని,వాటి స్కిల్స్ ను పెంచుకోవాలని,ఇందులో ముక్యముగా ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయన్నారు.ఈ కార్యకమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ పద్మ,కో-ఆర్డినేటర్ షాయజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన మోడీ వికసిత భారత్ బడ్జెట్

**-12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు**

**-పోతు గుంట రమేష్ నాయుడు**



**రాజంపేట, మేజర్ న్యూస్:** జనం మెచ్చిన మోడీ వికసిత భారత్ బడ్జెట్ ను ప్రైవేటు పెట్టారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుకుంట రమేష్ నాయుడు తెలియజేశారు. శనివారం ఆయన బిజెపి కార్యాలయంలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ వికసిత భారత్ బడ్జెట్ సామాన్య ప్రజలకు మధ్యతరగతి ఉద్యోగస్తులకు, రైతులకు మహిళలకు చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకున్న వారికి అందరికీ ప్రవేశపెట్టారు ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోడీ బహుమతి ఇచ్చారని ఆయన తెలియజేశారు. సూక్ష్మ సంస్థలకు తొలి ఏడాది రూ. 10 లక్షల వరకూ క్రెడిట్ కార్డులు,రూ.10వేల కోట్లతో ఫండ్ ఆఫ్ ఫండ్ ఏర్పాటు చేశారని ఆయన తెలియజేశారు.

## వెలుగులో వృద్ధులకు హెల్ప్ ఏజ్ ఇండియా శిక్షణ కార్యక్రమం

**- హాజరైన అల్లు కృష్ణారావు,ఎన్.మునిగోపాలకృష్ణ**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** హెరిటేజ్ ఇండియా రాష్ట్ర కోఆర్డినేటర్ అల్లు కృష్ణారావు వెలుగు వయోవృద్ధులకు సైబర్ నేరాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.వెలుగు కో-ఆర్డినేటర్ శ్రీమతి భాగ్యలక్ష్మి,ఉదయ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నమయ్య జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ ఈ శిక్షణ శిబిరంలో స్టేట్ కో-ఆర్డినేటర్ అల్లు కృష్ణ రావుకి సహాయ,సహకారాలు అందించారు.స్టేట్ కో-ఆర్డినేటర్ అల్లు కృష్ణమూర్తి రావు,మునిగోపాలకృష్ణ పలకరించి ఇక్కడ సేవలని అడిగి తెలుసుకున్నారు.ఇందులో భాగంగా వెలుగు సెక్రటరీ,కన్వీనర్ సిబ్బంది వారికి పుష్పగుచ్ఛం అందజేసి జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

## ముఖ్యమంత్రి,రవాణా శాఖ మంత్రిని కలిసిన జయచంద్రా రెడ్డి

ములకలచెరువు,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి నందు మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి నివాసము నందు అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మరియు ఆంధ్ర రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి మరియు రాష్ట్ర రవాణా శాఖ మరియు క్రీడ శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధికై ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల గురించి మరియు నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమాల గురించి ప్రణాళికను తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మంత్రికి అందజేయడం జరిగింది.తంబళ్లపల్లి నియోజకవర్గంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఉపాధి నిరుద్యోగ సమస్యలతోపాటు అన్ని రంగాలుగా పూర్తిగా వెనుకబడిందన్నారు.నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పారిశ్రామిక వాడలే ఏర్పాటు చేయాలని తంబళ్లపల్లె నియోజకవర్గం ఉందని బెంగళూరు ఎయిర్ పోర్టు మరియు తిరుపతి ఎయిర్పోర్ట్ అతి చేరువలో ఉన్నాయని తెలియజేశారు. టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డితోపాటు పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఉన్నారు.



## 2027 నాటికి పోలవరం పూర్తి



**(మొదటి పేజీ తరువాయి)**దానికి రూ.1000కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పోలవరానికి రూ.12వేల కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. గత 5 ఏళ్లలో రాష్ట్రాన్ని అడవి పందుల్లాగా మెక్కి సర్వనాశనం చేశారన్నారు. దీని ఫలితంగా 10 లక్షల కోట్లు అప్పు మిగిల్చారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రివైజ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూ.11,400 కోట్లు నిధులు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు. సంవత్సరానికి రూ. 32,520 కోట్లు పింఛన్లకు ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రం అధికంగా పింఛన్లకు ఖర్చు చేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. దేవేంద్రుడు పాలించిన రాజధాని అమరావతి అని ఈ అమరావతికి రైతులు స్వచ్ఛంధంగా 55 వేల ఎకరాలు భూమిని ఇచ్చారన్నారు. అమరావతి అభివృద్ధి కి 15వేల కోట్లు నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. ఆడ బిడ్డలకు దీపం పథకం కింద గ్యాస్ కలెక్షన్లు ఇచ్చి అనంతరం మూడు సిలిండర్లు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లకు గుంతలు లేకుండా చేశామన్నారు.చెప్పిన దానికంటే అధికంగా చేసి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. పోలవరం నుంచి మడకశిర గోదా వరి పెన్నా మీదుగా రాయల సీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇచ్చి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఇందుకు 80వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. రాయలసీమలో ప్రాజెక్టులు నిర్మించి సీమ ప్రజలకు నీరిచ్చిం రాయల సీమను రతనాల సీమగా మార్చేందుకు శ్రీకారం చుట్టిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. 2014-2019 టిడిపి అధికారంలో ఉన్న సమయంలో 64వేలకోట్లు ఖర్చు చేసి ఇరిగేషన్ ప్రాజెక్టులను పరుగులు తీయించామన్నారు. జూన్ లోపు తల్లికి వందనం కింద ప్రతి బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. మే నుంచి రైతు బరోసా కింద రూ.20వేలను మూడు విడతలలో ఇచ్చేందుకు శ్రీకారం చుడుతామన్నారు. చిరు వ్యాపారులకు, పోలీసులకు రూ.6500 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. రూ.22,250 కోట్లు ఖర్చు చేసి బకాయిలు లేకుండా చేశామన్నారు. రాష్ట్రానికి 6లక్షల 80వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. దీని వల్ల 4లక్షల 50వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కడప జిల్లాలోని కొప్పర్తిలో, కర్నూల్ జిల్లాలోని ఓర్వకల్లులో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసి బస్సులను ఈవి బస్సులుగా మార్చి ఎసి సదుపాయం కల్పిస్తామన్నారు. వాట్సప్ గవర్నన్స్ ద్వారా 161 సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో అని సేవలను అందుబాటులో ఉంచుతామన్నారు. 5 సంవత్సరాల కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టించి ఇవ్వడం జరుగుతుందన్నారు.



**ఐటి రంగానికి పునాది వేసింది టిడిపి ప్రభుత్వం:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ఐటి భవనం నిర్మించేందుకు, సాఫ్ట్ వేర్ రంగానికి తాను చేసిన సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. ప్రస్తుతం అమెరికా తలసరి ఆదాయం కన్నా మన తెలుగు యువత రెండు శాతం అధికంగా ఉందంటే ఐటి ఉద్యోగాల వల్లనే అన్నారు. ప్రస్తుతం గ్రామీణ యువతకు సైతం అత్యంత సులభతరంగా ఆదాయ వనరుగా మారిన వర్క్ ఫ్రమ్ హెరీమ్ ను కాస్తా వర్క్ ఫ్రమ్ నైబర్ హెరీమ్ విధానాన్ని అమలులోకి తీసుకోస్తమన్నారు. అంతకు ముందుగా వివిధ నగరాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్న పలువురు సంబేపల్లె మండలంలోని ఉద్యోగుల మనోభావాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి నాంది పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగానే రాష్ట్రంలో సాఫ్ట్ వేర్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు అందుతోందని రాష్ట్ర రాజధానిలో మరిన్ని ఐటి కంపెనీలు వచ్చే అవకాశాలను ఉన్నాయని రానున్న రోజుల్లో ఐటి నైపుణ్య శిక్షణా కార్యక్రమాల ద్వారా రాష్ట్ర యువతకు మరిన్ని ఐటి ఉద్యోగ అవకాశాలు అందుతాయని పలువురు ఐటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ గ్లోబల్ సిటీగా ప్రసిద్ధి గాంచిందంటే అందుకు నాంది పలికింది అప్పటి మన ప్రభుత్వ మే అని ప్రపంచమే చెబుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజధాని అమరావతికి కూడా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకు వస్తామన్నారు. ప్రజల నమ్మకాన్ని నేను ఎప్పుడూ ఒమ్ము చేయనని రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాం అని అందుకు అవసరమైన అన్ని సదు పాయాలను కల్పించానన్నారు. రాయచోటికి శీనివాసాపురం ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీనులో నీటిని స్టీరేకరించి రాష్ట్రంలో కోనసీను కంటే రాయలసీను అత్యధిక ఆదాయ వనరులను సృష్టిస్తామన్నారు. చెత్త నుండి సంపదను సృష్టించే మార్గాలను కూడా చేపడుతామ న్నారు. రాయలసీనులో హార్టికల్చర్, ఆంధ్రాలో ఆక్వా కల్చర్, కోస్తాల ఆయిల్ ఫామ్ పంటలు ఆర్థిక లాభాలకు బాటలు వేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. సంపదను సృష్టించే మార్గాలు తెలివి తేటలతోనే నస్తాయని, ఆ తెలివి మన పిల్లల చదువులోనే ఉందన్నారు. అందుకోసం మన పిల్లలను బాగా చదివించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని సంపద మార్గాలను వెతుక్కోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పి విద్యాసాగర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఆటోను ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు

**వేంపల్లె మేజర్ న్యూస్ :**వీరపునాయుని పల్లి మండలం నేల తిమ్మయ్య గారి పల్లె గ్రామ సమీపంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఆటోను ఢీకొట్టింది. ముకుంద ట్రావెల్స్ కు చెందిన బస్సు హైదరాబాదు నుంచి వేంపల్లి కు వస్తుండగా ఈ ఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వేంపల్లి పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన కూలీలు ఆటోలో ఎర్రగుంట్లకు వెళుతుండగా నేలతిమ్మయ్య గారి పల్లె గ్రామ సమీపంలో హైదరాబాదు నుంచి వస్తున్న ముకుంద ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఆంజనేయులు, శ్రీనివాసులు, అంజనమ్మ, లక్ష్మయ్య, వీరయ్య, రమణమ్మ, చిన్న రాయుడు లకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనం ద్వారా వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరయ్య (57)మృతి చెందాడు. ఆంజనేయులు పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు కడప రిమ్స్ కు తరలించారు. సంఘటన స్థలాన్ని వీరపు నాయిని పల్లె పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

# ఫిబ్రవరి 5న తలపెట్టిన ఫీజుపోరును విజయవంతం చేయండి

– మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె వైఎస్సార్సిపి కార్యాలయం నందు ఫీజు పోరు పోస్టర్లను ఆపార్టీ నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ జిల్లా కేంద్రం రాయచోటి నందు పోరుబాట కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు. కాగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అటవీ భూములు కబ్జా చేశారని కూటమి ప్రభుత్వం ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. 2005లో కొనుగోలు చేసిన భూమిపైన ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని ఇబ్బంది పెడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 8 నెలలైన ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం పట్ల విద్యార్థులు వారి తల్లితండ్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం విధానాలను ఎండ గడుతూ జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరుగు తుందని పేర్కొన్నారు. ఫీజ్ రీయంబర్స్మెంట్ విషయములో వైఎస్ ఆర్సిపి తలపెట్టిన కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ వైయస్సార్ ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో అందజేసిన విషయాలను గుర్తుచేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంవిద్యార్థులకుఇచ్చిన మాటకు కట్టుబడి న్యాయం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా,నాయకులు పాల్ చంద్రశేఖర్,ఈశ్వర్ నాయక్,నూర్ మొహిద్దిన్ ఖాన్,యాసిన్,మహేష్ బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజాశ్రేయస్సుకై పరితపిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా

– పుట్టినరోజు వేళ కొనియాడిన కౌన్సిలర్ తులసి రామకృష్ణ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సంక్షేమ పాలనతో ప్రజల మనసులు గెలిచిన నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని 20వ వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ తులసి,టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం, ఆపదలో ఆదుకునే గుణం ఎమ్మెల్యే నైజమన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన వాటిని పరి ష్కరిస్తూ తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారని కొనియాడారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌన్సిలర్ తులసి రామకృష్ణలు తనపైన చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆదరాబిమానాలుముమ్ముందుతనపై ఇలాగే ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి,మాజీ కౌన్సిలర్ కళ్యాణ్,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,డ్యాన్స్‌రెడ్డెప్ప,తమ్మిశెట్టి రామ కృష్ణ,హెూటల్ శంకర,పూజారి అంజి, పాల్గొన్నారు.

# వెలుగులో అట్టహాసంగా ఎమ్మెల్యే జహా పుట్టినరోజు వేడుకలు

– టిడిపి నాయకులచే చిన్నారులు,వృద్ధులకు అన్నదానం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల నందు శనివారం తెలుగుదేశం నాయకులు గంగారపు రామ్మూర్తి నాయుడు,నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),పోతబోలు సుధాకర్,వెంకటేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరుకాగా టిడిపి నాయకులు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచితనం, మానవత్వం కలబోస్తే ఎమ్మెల్యే జహా అని,ప్రజా శ్రేయస్సు,నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏకైక నాయకుడని కొనియాడారు. చిన్నపిల్లలు అంటే ఎమ్మెల్యే అమితమైన ప్రేమన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరంచిన్నారులు,వృద్ధమహి ళలకు అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేకి వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,టిడిపి నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మిశెట్టి రామకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ ప్రభాకర్,ప్రసాద్ దేవపట్ల, దొరస్వామి నాయుడు, ఆషిక్, సైదు,బావాజాన్, రాజేష్ టెంపర్,ప్రవీణ్ రాయల్,డ్యాన్స్ రెడ్డెప్ప, దేవా,సూరి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి అవ్వ తాత మోములో నవ్వులు చూడడమే ప్రభుత్వ ధ్యేయం : సుగవాసి



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ వీరబల్లి మండలం లోని ప్రతి అవ్వ, తాత, మరియు పింఛన్దారుల మోములో నవ్వు చూడడమే ప్రభుత్వ ధ్యేయం అని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. శనివారం ఆయన వీరబల్లి మండలం లోని మట్లి గ్రామపంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అవ్వ ప్రతి తాత అలాగే ప్రతి పింఛన్దారుని ముఖంలో నవ్వు చూడడమే ప్రస్తుత ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు పింఛన్ దారులు ప్రతి నెల ఒకటవ తారీఖున పింఛన్ తీసుకుంటూ ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని తెలిపారు ముఖ్యంగా ప్రతి పల్లె కు ప్రభుత్వం సిమెంట్ రోడ్లు మంజూరు చేసిందని అలాగే సంక్షేమ పథకాలు అమలులో తామే అగ్రగామిగా ఉన్నామని తెలిపారు ప్రజలు ఎంతో విశ్వాసంతో తమకు పట్టం కట్టారని అదే కృతజ్ఞతగా తాము ప్రజాసేవలో ముందు వరుసలో ఉంటామన్నారు అలాగే నియోజకవర్గంలోని ఎవరికి ఏ కష్టం వచ్చినాఎన్నిఇబ్బందులువచ్చినా తాను అందుబాటులో ఉంటానని ప్రతి కార్యకర్తకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి 100 శాతం కృషి చేస్తానని తెలిపారు. లిరాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామజిక ఫించన్ పంపిణి కార్యక్రమంఉదయం6 గంటలకు పార్టీ నాయకులు, మండల గ్రామ వార్డు నాయకులు, తెలుగుదేశం పార్టీఅభిమానులుఅందరూసమన్వయంతో సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి ఒక పండుగ వాతావరణంగా అవ్వ,తాతల కి ఫించన్ పంపిణి చేశారు. ఈకార్యక్రమంలోప్రభుత్వఅధికారులు , సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 వేలు విరాళం

– యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పీటీఎం మండలం, బూర్లపల్లి పంచాయతీ,బూర్లపల్లిలో శ్రీకోదండ రామాలయం పునర్నిర్మాణ పనులు గ్రామస్తులు చేపట్టారు. దీంతో గ్రామస్తులు యంగ్ ఇండియా ఫౌండేషన్ వారిని సంప్రదించారు. శనివారం బూర్లపల్లి సర్పంచ్ బుచ్చిగారి సుబ్బిరెడ్డి,గ్రామస్తులు ఎన్.కృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఎన్. బయ్యారెడ్డి, వెంకటరామయ్య చలపతి తదితరులు సమక్షంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ తరుపున తమ వంతుగా దేవస్థానం నిర్మాణం కొరకు రూ.5 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోఫౌండేషన్ సభ్యులు రాజశేఖర్,రెడ్డి బాషా, శ్రీనివాసులు,అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాలు వార్వసత్వ సంపదని,వాటిని కాపాడుకొని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాలి

– మదనపల్లి ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావు సూచనలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** 36వ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు మదనపల్లె రవాణాశాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రవాణాశాఖాధికారి ఏ.అశోక్ ప్రతాప్ మాట్లాడుతూ విద్య జివితంలో క్రమశిక్షణ నేర్పిస్తే,ఆ క్రమశిక్షణతో రోడ్డు నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు. అనంతరం మోటారు వెహికల్ ఇన్ స్పెక్టరు టి.శివలింగయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాలని,సెల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్,మితిమీరిన వేగం వల్లనే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. వాటిని అరికట్టడం మనచేతుల్లోనే ఉందని తెలిపారు. హెల్మెటును ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,కారులో ప్రయానించేటప్పుడు సీటు బెల్టు మర్చిపోకుడదని తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి మాట్లాడుతూ రోడ్డు భద్రతను సామాజిక బాధ్యతగా యువత గుర్తించి నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు సూర్యశేఖర్ రెడ్డి,మోహనవల్లి, విష్ణుప్రియ,హాజీరా,జ్యోతి,వనజ,ఖాజావలి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పెళ్లిరోజు శుభాకాంక్షలు

చిన్ని సురేష్ సువర్ణకు శుభాకాంక్షలు కిరణ్

నేటి దినపత్రిక సూర్య ఇంచార్జ్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలం కొత్త బజార్లో నివాసం ఉంటున్న కన్యకా పరమేశ్వరి గుడి సహాయ కార్యదర్శి చిన్ని సురేష్ ,సువర్ణ కు వార్షిక వివాహ మహోత్సవం జరుపుకొనుచున్న చిన్ని సురేష్ బాబు, సువర్ణ గార్లకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండవలెనని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న బైసాని కిరణ్ కుమార్ నేటి దినపత్రిక సూర్య ఇంచార్జ్ స్నేహితులు, గునిశెట్టి రమేష్, చలపాటి హరినాథ్, అమరా మధు బాబు , కామిశెట్టి బాలాజీ, వాక్చర్ల నరసింహ ప్రసాద్, అంబటి బాలాజీ, కలపాటి శ్రీధర్ కామిశెట్టి గణేష్, బైసాని సతీష్ కుమార్, గొబ్బూరు నరేంద్ర, విష్ణు మొదలగువారు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిద్దవటం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆకస్మిక తనిఖీ

జిల్లా విద్యాశాఖ అధికారి

**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్, శంషుద్దీన్ ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు రికార్డులు ఉపాధ్యాయుల హాజరు, మెనూ తనిఖీ చేశారు ఈ సందర్భంగా శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ స్కూల్ నందు మార్చి నెలలో జరగబోయే10 తరగతి పరీక్షలు రాసే విద్యార్థినీ విద్యార్థులు ఉత్తీర్ణత శాశం పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ సమయపాలన దిశగా రావాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని విద్యార్థినీ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం లేకుండా చూడాలని వంటగది ప్రాంతంలో అపరిశుభ్రత లేకుండా చూడాలని మెనూ చార్ట్ ప్రకారం క్రమం తప్పకుండా భోజనం అందించాలని విద్యార్థులు చదువుల పట్ల క్రీడలు పట్ల అన్ని రంగాలలో రాణించాలని మండలంలో ప్రభుత్వ పాఠశాలలు తనిఖీలు చేపడతామని అన్నారుకార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీరాములు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



సూర్య



# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన దృశ్యమాలిక



అంగరంగ వైభవంగా, ప్రారంభమైన

# మాఘ మాసం పూజా కార్యక్రమాలు..!





బద్వేల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బద్వేల్ నియోజక వర్గం వల్లేరవారిపల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు మాఘమాసం ఆరంభంతో మొదటి శని వారం సందర్భంగా స్వామి వారికి పలు నదుల గంగా జలాలు, బావి నీళ్ళతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకారంలో స్వామివారి భక్తులకు దర్శనం భాగ్యం కలిగించారు. తదుపరి స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు ప్రత్యేక అలంకారంలో పూజాది కార్యక్రమలను భక్తులకు వీడియో కాల్ ద్వారా పలువురు ప్రముఖులు, జబర్దస్త్ ఆర్టిస్టులు స్వామి వారిని దర్శించుకున్నారు, పూజాది కార్యక్రమాల అనంతరం వేద పండితులు మాటాడుతూ మాఘమాసంలో కఠిన దీక్షతో అమ్మవార్లకు నవరాత్రులు కానీ, విష్ణుమూర్తులకు ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు నిమనిష్ఠలతో నిర్వహించటం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మాఘమాసంలో స్వామి వారి వ్రతం ఆచరించిన స్వామివారి దర్శనం అత్యధిక సార్లు దర్శించుకున్న అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న పూర్వజన్మ పాప కర్మలు, పితృశాప దోషాలు, గండాంతర దోషాలు కూడా తొలగిపోయి మనకు ఉన్నటువంటి కొన్ని కొన్ని బాధల నుంచి విముక్తి కలిగి మనసుకు మనశ్శాంతి, ప్రశాంతత కలుగుతుందని కావున శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులు ప్రతి ఒక్కరు స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అభిషేకాన్ని వీక్షించి స్వామివారి సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరని తెలియజేసారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయ ప్రాంగణంలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది .అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించినవారు వల్లెరవారి పల్లె గ్రామానికి చెందిన రామన బోయిన అయ్య వారయ్య ధర్మపత్ని గంగమ్మ వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో ప్రముఖులు ప్రాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు..







కడప, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ తోపాటు పలు కార్యక్రమాలను ముగించుకుని శనివారం సాయంత్రం 4.43 గంటలకు కడప విమానాశ్రయం నకు చేరుకొని తిరిగి హైదరాబాద్ బేగంపేట విమా నాశ్రయానికి సాయంత్రం 4.54 గంటలకు విమానంలో బయలుదేరి వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన వీడ్కోలు లభించింది.

కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, కడప ఇంచార్జ్ ఆర్డీఓ సాయిశ్రీ, నేతలు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, అధికారులు, తదితరులు ఘన వీడ్కోలు పలికారు.

# ట్రిబుల్ ఐటీలకు నిధుల కొరత

### అన్ని ట్రిబుల్ ఐటీలకు రూ300 కోట్లు అవసరమనీ ప్రతిపాదనలు
### 660 రెగ్యులర్ పోస్టులు భర్తీ చేసేందుకు ప్రణాళిక

వేంపల్లె, మేజర్‌న్యూస్:రాష్ట్రంలో రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధిలోని నాలుగు ట్రిబుల్ ఐటీలకు నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయని ఆర్జీయూకేటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని నాలుగు ట్రిబుల్ ఐటీలు నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం లోని ట్రిబుల్ ఐటీలకు నూతన భవనాలు, ఇన్ఫ్రా స్ట్రక్చర్, కంప్యూటర్లు, మౌలిక వసతులు, మెస్సులు తదితర వాటికి రూ300 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గతంలో రూ100 కోట్లు అడగగా.. రూ 50 కోట్లు జీతాలకే సరిపోయిందని అన్నారు. ప్రస్తుతానికి ఒంగోలు ట్రిబుల్ ఐటీ కి సంబంధించి నూతన భవనాలు రూ200 కోట్లు, శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ కి సంబంధించి రూ 50 కోట్లు, ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ, ఒంగోలు ట్రిబుల్ ఐటీలకు సంబంధించి రూ50 కోట్లు అవసరం ఉందన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం పియుసి, ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించి 660 రెగ్యులర్ పోస్టులను భర్తీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. అయితే కొందరు కోర్టుకు పోవడంతో పోస్టుల భర్తీ ఆగిపోయిందని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కోర్టు కేసులను క్లియర్ చేసిన తర్వాతనే రీ-నోటిఫికేషన్‌ను ఇచ్చి పోస్టులు భర్తీ చేయాలని ప్రణాళిక రూపొందించనుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నిధులు అంతంత మాత్రమే ఉన్నాయని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం కాంట్రాక్టు



పద్ధతుల పనిచేస్తున్న అధ్యాపకులకు మినిమం టైం స్కేల్ ను అందించాలని విలేకరులు అడగగా ఈ విషయంపై తమ చేతుల్లో లేదని ప్రభుత్వ మే నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ట్రిబుల్ ఐటీలలో కొత్తగా ఏఐఎంఎల్ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ మిషన్ లర్నింగ్) కోర్సును ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అయితే ఈ కోర్సుకు సంబంధించి గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. అనంతరం ట్రిబుల్ ఐటీలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా సైకాలజిస్ట్ లను పిలిపించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని డైరెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సంద్ర, డైరెక్టర్లు ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా, ప్రొఫెసర్ బాలాజీ, ప్రొఫెసర్ భాస్కర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే మెరుగైన సమాజంపై అవగాహన సదస్సు




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : యోగివేమన విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం యూనిట్ -9, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవడం పై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు, వైద్యుడు అయినటువంటి డా॥వి. బ్రహ్మ రెడ్డి పాల్గొన్నారు. సభను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ తనకు చదువు చెప్పిన గురువులకు, ఆర్థికంగా ఆదుకున్న ప్రభుత్వానికి ఋణపడి ఉండాల్సిన భాధ్యతగా ఈ సమాజానికి ఎంతోకొంత మేలు చేయాలి. సమాజంలోని మూఢ నమ్మకాలను తొలగించాలి విధ్యార్థులను విజ్ఞానం వైపు మరల్చ వారిని ఉన్నత శిఖరాలకు దగ్గరయ్యే ఆలోచనలను ప్రేరిప్పించాలి అనే సంకల్పంలో ఈ వేదిక ముఖ్య ఉద్దేశ్యం అని చెప్పారు. చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు కష్టం కావున ఉపాధి ఏర్పరచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ, కె.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దృక్పదంవైపు తీసుకు వెళ్లాలన్నారు. సమాజంలో ఎలా మెలగాలి అనే ఈ సదస్సు ద్వారా, జన విజ్ఞాన వేదిక ప్రదర్శించిన మ్యాజిక్ షోను బట్టి విద్యార్థులు మారాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త వెంకట్రామిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ యూని ట్-9 డా. కె. శ్రీనివాసరావు, వలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కూడా కేంద్ర బడ్జెట్లో విభజన హామీల ప్రస్తావన లేదు

### గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కారుగా ముందుకు పోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నప్పటికీ ఆచరణలో శనివారం పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్ర అప్పుడప్పుడు విభజన హామీలల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేకపోయారన్నారు, కనీసం కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, వెనకబడిన జిల్లాల అభివృద్ధి ప్యాకేజీ పై కూడా బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం విచారకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో వేతన జీవులపై విధించే పన్ను విధానంలో స్లాబుల రూపంలో ఊరట కల్పించినప్పటికీ పరోక్ష పన్నుల ద్వారా దోపిడీకి ద్వారాలు తెరిచిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ కేటాయింపులను త్వరలో జరగనున్న ఆయా రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ కేటాయింపులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. కేంద్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు వెన్నుదన్నుగా నిలిచిన టిడిపి ప్రజా ప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు.

# కేంద్ర బడ్జెట్లో ఏపికి మళ్ళీ టోపీ

## ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: గత 10 సంవత్సరాలుగా ప్రతి కేంద్ర బడ్జెట్లో ఏపి కి అన్యాయం చేసినట్లుగానే ఈ ఏడాది బడ్జెట్లో కూడా మోడీ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌కు అన్యాయం చేసిందన్నారు తులసి రెడ్డి. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు చేస్తామని బడ్జెట్ సందర్భంగా చెప్పలేదని విభజన చట్టంలో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు విడుదల చేయాలని కానీ బడ్జెట్లో కేటాయించలేదన్నారు. విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగాలనీ దీని గురించి బడ్జెట్లో ప్రస్తావించ లేదన్నారు. విభజన చట్టం లో 13 వ షెడ్యూల్ ప్రకారం దుగ్గరాజ పట్నం ఓడరేవును కేంద్రం నిర్మించాలనీ దీని గురించి బడ్జెట్ లో ప్రస్తావించ లేదనీవిభజన చట్టం ప్రకారం విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులను కేంద్రం నిర్మించాలి కానీ దీనిపై కూడా బడ్జెట్ లో ప్రస్తావించ లేదనీ మండిపడ్డారు. విభజన చట్టంలో సెక్షన్ 90 ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు దీనిని 45.72 మీటర్ల(150అడుగులు) ఎత్తులో కేంద్ర ప్రభుత్వం నిర్మించాలనీ ఎప్పుడో పూర్తి అవ్వాల్సి ఉందని అన్నారు .41.15 మీటర్లు(135అడుగులు) ఎత్తులో నిర్మిస్తామని బడ్జెట్లో చెప్పడం శోచనీయమని ఆ ఎత్తులో నిర్మిస్తే కేవలం బ్యారేజిగా మిగిలిపోతుందని విభజన చట్టంలో సెక్షన్ 94 ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాజధానిలో రాజ్ భవన్, సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణానికి, మౌలిక సదుపాయాలకు గ్రాంట్ ఇవ్వాలనీ వాటి ప్రస్తావన బడ్జెట్లో లేదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబులింజన్ ప్రభుత్వం ఉన్నా రాష్ట్రానికి అన్యాయం జరగడం శోచనీయం అన్నారు.

# పెన్షన్ పంపిణీని పరిశీలించిన ఎంపీడీఓ



చెన్నూరు, మేజర్‌న్యూస్ : చెన్నూరు మండలం వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో శనివారం ఉదయాన్నే సూర్యోదయానికి ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయ ఉద్యోగులు చేపట్టి పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చెన్నూరు 1వ సచివాలయ పరిధిలో అందిస్తున్న పెన్షన్స్ పంపిణీ కార్యక్రమాన్ని చెన్నూరు మండల ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు పరిశీలించి లబ్ధిదారులకి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై దాడి చేసిన ఎస్ఐ మధుసూదన్ రావు



లింగాల, మేజర్‌న్యూస్ : పులివెందుల రూరల్ సీఐ న్ వి.రమణ ఆదేశాల మేరకు లింగాల ఎస్ఐ, మధుసూదన్ రావు , వారి సిబ్బంది, కలిసి ఉదయం 11 గంటల సమయంలో అంబకపల్లి గ్రామంలోని కొమ్మ, శివ గంగిరెడ్డి ఇంటిలో బెల్ట్ షాప్‌లో మద్యం అమ్ముతుండగా దాడి చేసి 56 (180ఎంల్)మందు బాటిల్స్‌ను పట్టుకుని, కేసు నమోదు చేసినట్టు తెలిపారు. వారిని సోమవారం రిమాండ్ కు పంపుతున్నట్టు ఎస్ ఐ,మధుసూదన్ రావు తెలిపారు. పులివెందుల రూరల్ సీఐ,న్ వి,రమణ మాట్లాడుతూ ఏ గ్రామలలో అయినా బెల్టు షాపులు పెట్టిన, సారా అమ్మిన, గుట్కాలు అమ్మిన, అనవసరమైన గొడవలకు పాల్పడిన,లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసిన, మైనార్టీలు డ్రైవింగ్ చేసిన,హెల్మెట్ లేకుండా బైకు తోలిన, సీట్ బెల్ట్ పెట్టకుండా వాహనాల నడిపిన,ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రమణ, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండండి. హోమియోపతి వైద్య నిపుణులు

## డాక్టర్ షాకీర్ హుస్సేన్



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం నగర పరిధిలోని గురుకుల పాఠశాలలో డాక్టర్ షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ చలికాలం నుంచి ఎండాకాలంలోకి మారుతున్న వేళ వాతావరణ పరిస్థితుల్లో తేడాల వల్ల వచ్చేటటువంటి సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కమలాపురం ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ షాకీర్ హుస్సేన్అన్నారు. శనివారం కమలాపురంలోని గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం చికెన్ ఫాక్స్ (అమ్మవారు) వ్యాధి ఎక్కువగా ప్రజలలో ఉన్నదని దీనిపట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు పరిశోధన పరిశుభ్రత,శారీరక శుభ్రత మనిషి ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు. గురుకుల పాఠశాలలోనే విద్యార్థులను పరిశీలించి వారికి అవసరమైనటువంటి పల్స ట్రిల్ల , చికెన్ ఫాక్స్ కు సంబంధించినటువంటి మందులు 562 మందికిపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ఈశ్వరి దేవి మఠంలో వేలం పాటలు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఈశ్వరి దేవి మఠం నందు ఈనెల 10న మధ్యాహ్నం 3 గంటలకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు. శ్రీ ఈశ్వరి దేవి మఠం కార్య నిర్వహణ అధికారి బివి. జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలు శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతి శ్రీ వీరశివకుమార స్వాములవారి సమక్షంలో జరుగును. మఠం నందు భక్తులు సమర్పించుకున్న కొబ్బరి చిప్పలు వసూలు చేసుకొని హక్కునకు 50 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ రుసుము వసూలు చేసుకునే హక్కు నాకు 30000 డిపాజిట్ మఠం నందు భక్తుల సమర్పించు తలనీలాలు వసూలు చేసుకునే హక్కు నాకు 25000 డిపాజిట్ చెల్లించవలెను పాదరక్షకులు భద్రపరచుకొను హక్కునుకు 10 వేలు డిపాజిట్ అలాగే అమ్మవారి చీరలు 2వేలు డిపాజిట్ పాట ముగిసిన వెంటనే డిపాజిట్‌తో కలిపి వన్ బై మూడు వంతు పైకము వెంటనే చెల్లించవలెను. అట్లు చెల్లించని పక్షమున వారు కట్టిన డిపాజిట్ పైకము అపరాధము కింద జమచేసి పాట రద్దుచేసి తిరిగి వేలం వేయబడుతుందన్నారు.. మిగిలిన వేలంపాట షరతులు మఠం కార్యాలయం నందు సంప్రదించగలరు .హెచ్చు పాటదారుడు 1-4-2025 నుండి 31-3-2026 వరకు హక్కునకు స్వాధీనపరచుకొనవలెను. డిపాజిట్ నగదు రూపంలో చెల్లించవలెను. వివరాలు కొరకు సెల్ 9849617179 సంప్రదించాలన్నారు.

# విద్యుత్ శాఖ రూరల్ ఏఈగా కె.రమేష్

## రూరల్ ఏఈని కలిసిన విద్యుత్ శాఖ ఉద్యోగులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : విద్యుత్ శాఖ కార్యాలయంలో పులివెందుల రూరల్ ఏఈగా శనివారం బాధ్యతలు చేపట్టిన కంపరాజు రమేష్‌ను విద్యుత్ అధికారులు ఏ.డి.ఈ గురుమోహన్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కాంట్రాక్టర్ నాయుడు, కులశేఖర్ రెడ్డిలు ఆయన కార్యాలయంలో కలిసి దృశ్యాలువతో ఘనంగా సత్కరించి అభినందలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దామన్నారు. రైతులకు, ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గజ ప్రతిష్ట మహోత్సవాలు



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గొల్ల బాబాయ్ గ్రామంలో నిర్వహిస్తున్న సీతారామ లక్ష్మణ సమేత కోదండరామ స్వాములయం నందు గజ ప్రతిష్ట మహోత్సవాలు రెండో రోజున శనివారం తెల్లవారు జామున 4 గంటల 40 నిమిషాలకు ధ్వజ ప్రతిభ నిర్వహించారు ముందుగా యంత్ర పూజ కలన్యాసాన్ని తదితర పూజలు నిర్వహించారు అనంతరం ప్రతిష్టను జైశ్రీరామ్ భక్తుల నినాదాలతో చేపట్టారు తదనంతరం మహా కుంభాభిషేకానికి చేపట్టారు 11 గంటలకు సీతారామ కళ్యాణాన్ని విభవంగా నిర్వహించి మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని కార్యనిర్వహకులు భక్తులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు.

# స్కౌట్ మాస్టర్‌కు సన్మానం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణంలో నివాసమున్న స్కౌట్ మాస్టర్ వై.చంద్రశేఖర్ రెడ్డికి తమిళనాడు ప్రభుత్వం శనివారం సన్మానించింది. ఈ సందర్భంగా స్కౌట్ మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చి జిల్లాలో మనపరాయి గ్రామంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు అన్నారు. ఈ జాతీయ కార్యక్రమానికి శ్రీలంక జాతీయ స్కౌట్స్ గైడ్ నుంచి శ్రీమతి ప్రార్ధన లియోజన మరియు భారత జాతీయ స్కౌట్ మరియు గైడ్ డైరెక్టర్లు దేహానా వాస్తర్ కడప సెక్రెటరీ ప్రమీల చేతుల మీదగా తమకు మెమెంటో అందజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా నన్ను జాతీయస్థాయిలో గుర్తించి ఆహ్వానించి సన్మానం చేసిన జాతీయస్థాయి నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# రామకృష్ణారెడ్డి సేవలు అభినందనీయం

## మండల శాఖ అధికారులు

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : జనవరి 31వ తేదీన పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ముత్తుముల రామకృష్ణారెడ్డి సేవలు అభినందనీయమని పోరుమామిళ్ల మండల విద్యాశాఖ అధికారి డి. కాషయ్య, తాసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ రమణారెడ్డిలు తెలిపారు. పోరుమామిళ్ల ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలోని శ్రీ శక్తి భవన్‌లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రామేశ్వరంలో ఎంపీపీఎస్ పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు, మౌలిక వసతులను కల్పిస్తూ ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయుడనేవాడు కొవ్వొత్తి లాగా తాను కరుగుతూ ఇతరులకు వెలుగులను నింపేవాడు ఉపాధ్యాయుడు అన్నారు. విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడమే కాక నైతిక విలువలను కూడా పెంపొందించేవాడు ఉపాధ్యాయులు అన్నారు. తాను ఎక్కడ పని చేసినా విద్యార్థులతో గ్రామ ప్రజలతో మమేకమై పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యాశాఖంపై తన పాఠశాలలో బొమ్మలను ముద్రించడం జరిగిందన్నారు. రామకృష్ణారెడ్డి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం జరిగినది. అంతేకాకుండా కలసపాడు మరియు రామేశ్వరం ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి కోసం దాదాపు పది లక్షల రూపాయలు సొంతం గా ఖర్చు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి వ్యక్తులు మన విద్యాశాఖలో ఉండడం చాలా అరుదు అని ఆయన సేవలో హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొని రామకృష్ణారెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి: సీఐటీయూ

### ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ సీఐటీయూ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు గౌరవ అధ్యక్షులు జి. ఏసుదాస్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి పూల అంగలు వద్ద ఉన్న ఆటో డ్రైవర్స్‌ను సిఐటియులోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది ఆటో డ్రైవర్ ఉంటే కడప జిల్లాలో 35వేల మంది ఆటో డ్రైవర్లు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను గమ్యస్థలానికి చేరవేస్తూ ప్రభుత్వానికి కోట్ల రూపాయలు పన్నులు చెల్లిస్తున్న ఆటో డ్రైవర్లకు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీగా చలానాలు పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21, 31 రద్దు చేసి డ్రైవర్ కల్పించాలని కోరారు. డీజిల్ పెట్రోల్ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ 30 శాతానికి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆటోల మీద ఉన్న పోలీస్ ఈ చలనాలు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముని మధు,శంకర్, రామంజి, నాని, చంద్ర, మునిశేఖర్, మునయ్య , మహేష్, చిన్నమన్నయ్య, చౌడయ్యలు పాల్గొన్నారు.

# కాశీ మహాపాదయాత్రను ప్రారంభించిన తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి




పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల నుండి కాశీవరకు మహా పాదయాత్రను తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ప్రారంభించారు. పులివెందుల టీడీపీ నేత శేఖర్ రెడ్డి తండ్రి కొమ్మశివయ్య, సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో అతని భక్త బృందం కసనురు గ్రామం నుంచి కాశీ వరకు పాదయాత్రను మొదలుపెట్టారు ఈ మహా పాదయాత్రను మారెడ్డి జోగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, వర్ధన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాదయాత్ర భక్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి పందుల వల్ల జరిగిన పంటనస్టానికి రైతుకు ఆర్థిక సాయం

### నగదును అందించిన ఫారెస్ట్ రేంజర్ బాల సుబ్రహ్మణ్యం



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి గ్రామానికి చెందిన రైతు సువర్ణ తనకున్న వ్యవసాయ భూమిలో అరటిపంటను సాగు చేశారు. అయితే అడవి పందుల దాడితో పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. విష్యం తెలుసుకున్న వేంపల్లి ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ వివరాలు సేకరించాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది ఇచ్చిన నివేదిక ప్రకారం ఉన్నతాధికారులకు పంపి రైతుకు న్యాయం జరిగేలా చేశారు. నష్టపోయిన రైతుకు 90,270 రూపాయాల ఆర్థిక సాయం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మంజూరు చేశారు. ఆ నగదును ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్ ఖాదర్ జిలానీ, బీట్ ఆఫీసర్ శివమోహన్ రెడ్డి, లు డిడి రూపంలో రైతుకు అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన ఫారెస్ట్ సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలి

### గ్రామ సర్పంచ్ ఎం. శ్రీనివాసులరెడ్డి




మైదుకూరు, మేజర్‌న్యూస్: ఆర్థిక అక్షరాస్యత పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని అన్నలూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎం. శ్రీనివాసులరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక గ్రామ సచివాలయం నందు రిజర్వ్ బ్యాంకు వారి సౌజన్యంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొదుపు సంఘాల మహిళలు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామ సచివాలయ కార్యదర్శి టి. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలు పొదుపు నిర్వహణ జాగ్రత్తలు గురించి ఈ కార్యక్రమం చాలా ఉపయోగంగా ఉందన్నారు. ప్రజలకు ఇలాంటి అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, తోటి మిత్రులకు తెలియజేయాలని సూచించారు. రిటైర్డ్ ఏపీజీబీ మేనేజర్ కృష్ణారెడ్డి సైబర్ క్రైమ్స్, బ్యాంకు లావాదేవీల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె .ఎస్ .రూరల్ మీడియా కళాజాత బృందం కళా ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థిని చితకబాదిన సిబ్బంది

కాశినాయన, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ జిల్లా కాశినాయన మండలం నరసాపురం గ్రామంలోని ఎస్సీ బాలుర హాస్టల్ వసతి గృహంలో శుక్రవారం ఓ విద్యార్థిని అక్కడ పనిచేసే సిబ్బంది (సంగటి రవికుమార్) కమాటి చితకబాదిన సంఘటన వెలుగులోకి వచ్చింది. స్థానిక వసతి గృహంలో కమాటిగా పనిచేస్తున్న సంగటి రవికుమార్ మద్యం షాపులోకి పోయి మందు తేలేదని నెపంతో హాస్టల్ విద్యార్థి ఎర్రంపల్లి అభిలాషను హాస్టల్ సిబ్బంది రవికుమార్ అనే వ్యక్తి ఆ విద్యార్థికి ఓ పని చెప్పగా, ఆ విద్యార్థి చేయకపోవడంతో ఆ విద్యార్థిని వీపుపైన, శరీరంపైన బెల్టుతో చితక బాదాడు. దీంతో ఆ విద్యార్థి వీపు పైన కమిలిపోయిన గాయాలు చూస్తే చాలా బాధేస్తుంది. ఈ గాయాలను చూసిన వారంతా ఆ విద్యార్థిని ఇలా చితకబాదడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హాస్టల్ ఉన్నతాధికారులు స్పందించి ఆ సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థి తల్లిదండ్రులు పలువురు కోరుతున్నారు.

# టీడిపి నాయకుడు సింగారెడ్డి రజనీకాంత్ రెడ్డి దాతృత్వం



వేంపల్లి, మేజర్‌న్యూస్: తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 77వ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు సోమవారం జరిగే వార్షికోత్సవ వేడుకల్లో బహుమతులు ప్రధానం చేయుటకు పాఠశాల పూర్వ విద్యార్థి మరియు వేంపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ సింగారెడ్డి రజనీకాంత్ రెడ్డి (సూరి) రూ.10వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు శివమునెమ్మ మాట్లాడుతూ పాఠశాలకు దాతృత్వాన్ని అందించిన రజనీకాంత్ రెడ్డిని అభినందిస్తూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పాఠశాల పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం, విద్యా ప్రగతి కోసం, క్రీడాభివృద్ధి కోసం ఆర్థిక సాయం అందించాలని కోరారు. పాఠశాల చైర్మన్ బుజ్జి మాట్లాడుతూ పాఠశాల విద్యాభివృద్ధికి, క్రీడా ప్రగతికి చేయూతనందించిన దాత రజినీకాంత్ రెడ్డినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, బాబు, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లేస్మెంట్ సెల్ నూతన కమిటీ ఏర్పాటు

### డైరెక్టర్‌గా ఆచార్య విజయ భారతి



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వ విద్యాలయం ప్లేస్మెంట్ సెల్ నూతన కమిటీ సభ్యులను నియమించారు. నియామకపు ప్రత్రాన్ని ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి ,కులసచివులు ఆచార్య పుత్తాపద్మ నూతన కమిటీకి అందజేశారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ జి. విజయ భారతి (వాణిజ్య విభాగం, వైవీయూ, కడప) సభ్యులుగా డా.కె. లలిత, (అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకాలజీ), డాక్టర్ బి. రెడ్డయ్య, (అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్, టెక్నాలజీ), డాక్టర్ జి. నాగేశ్వర రెడ్డి(అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈఈఈ, వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల ప్రొద్దుటూరు), డా. ఎన్. గణేష్ నాయక్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్)ను నియామకపు పత్రాలు పొందారు. ఇదివరకు ఈ స్థానంలో పనిచేసిన వారి పదవీకాలం పూర్తికావడంతో వైస్ ఛాన్సలర్ ఉత్తర్వుల మేరకు నూతన నియామకం చేశామని రిజిస్ట్రార్ పద్మ తెలిపారు.

# ఇది సామాన్యుల బడ్జెట్

### భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లి, మేజర్‌న్యూస్ : సామాన్యులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేంపల్లిలో ఆయన మాట్లాడుతూ దేశంలో 12 లక్షల వరకు ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. రైతులకు ప్రత్యేక రుణాలతో పాటు స్వల్ప కాలిక రుణాలు 3లక్షల నుంచి 5లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 5 లక్షల వరకు పెంచబడిందని చెప్పారు. msmeలకిచ్చే రుణాలు ఐదు కోట్ల నుంచి 10 కోట్లకు పెంచడం జరిగిందన్నారు. సూక్ష్మ సంస్థలకు తొలి ఏడాది నుండి 10లక్షల వరకు క్రెడిట్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. వచ్చే నాలుగు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్ల్ నిధులు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ఎన్డీయే కూటమితో ఆంధ్రప్రదేశ్‌కు బంగారు భవిష్యత్తు కలుగుతుందని అన్నారు. సబ్ కె సాత్ సబ్ కె వికాస్ అందరి అభివృద్ధి కొరకు అందరిని కలుపుకుని అందరికి మేలు కలిగేలా బడ్జెట్ రూపాపొందించారన్నారు.

# జ్యోతి క్షేత్రాన్ని కాపాడుకుందాం అందరూ ఏకంకండి



కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలం కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రంలోని కొన్ని భవనాలను ఈ మధ్యకాలంలో మూడుసార్లుగా అటవీ శాఖ అధికారులు కూల్చడం జరిగింది. జ్యోతి క్షేత్రం పరిశీలన భాగంగా బ్రహ్మంగారిమఠం తోట్లపల్లి శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వాములవారు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలతో పాటు స్థానికులు కూడా పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామీజీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న ఎన్నో దేవాలయాలను ప్రాణ ప్రతిష్ట చేసి వేలాది మందికి నిత్యం అన్నదానాన్ని అందించే విధంగా ఏర్పాట్లు చేసిన కాశిరెడ్డి నాయన క్షేత్రం ఈ విధంగా శిథిలా వస్త స్థితికి చేరుకునే విధంగా రావడం దురదృష్టకరం కాశిరెడ్డినాయన మండలంలోని ప్రజలంతా ముక్తకంఠంతో ఏకమై ఈ జ్యోతి క్షేత్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం వచ్చిందని వివరించారు. మండలంలోని అన్ని పంచాయతీల నుండి అన్ని గ్రామాల నుండి ప్రతి ఇంటి నుండి కాశిరెడ్డి నాయన భక్తులు అందరూ 07న శుక్రవారం కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రానికి చేరుకోవాలని భక్తులకు పిలుపునిచ్చారు.

# బద్వేలులో సినిమా థియేటరు దందా...!

## ప్రేక్షకుల జేబులకు చిల్లు...అధిక రేట్లకు టికెట్ల విక్రయాలు... తినుబండారాలపై అధిక వసూలు

బద్వేల్ మేజర్ న్యూస్ . బద్వేల్ పట్టణంలో సినిమా థియేటర్ యజమాని ప్రభుత్వం నిర్దేశించిన రేట్ల కన్నా ప్రేక్షకుల వద్ద అధికంగా వసూలు చేస్తున్నారు. వివరాలకు వెళితే పోరుమామిళ్ల రోడ్డులో ఒక సినిమా థియేటర్ యజమాని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన రేట్ల కన్నా ప్రభుత్వ అధికారుల ఆదేశాలను ఉల్లంఘించి ఇష్టానుసారంగా టికెట్టు పై ధరలు ముద్రించకుండా అధికంగావసూలు చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఏవైనా కొత్త సినిమాలు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వారికి థియేటర్ యజమానులకు కొంత వెసులుబాటు కల్పిస్తూ కొద్ది రోజులు అధికరేట్లకు టికెట్లు అమ్ముకోవచ్చని అనంతరం యధావిధిగా అధికారులు నిర్ణయించిన రేట్లకే ప్రేక్షకులకు విక్రయించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అలా చేయించకుండా థియేటర్ యాజమాన్యం అధిక రేట్లు వసూలు చేస్తూ ప్రేక్షకుల జోబులకు చిల్లులు వేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో రెండు సినిమా థియేటర్లో సినిమాలు ప్రదర్శించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినోదం కోసం అధికంగా థియేటర్లకు వస్తూ ఉండడం పరిపాటిగా కానీ వాటలో ఒక థియేటర్ యజమాని ప్రభుత్వ ఆదేశాల మేరకే సినిమా టికెట్లు విక్రయిస్తున్నప్పటికి పోరుమామిళ్ల రోడ్డులోని థియేటర్ యజమానీ మాత్రం టికెట్ ధరలు ముద్రించకుండా ఇష్టానుసారముగా విక్రయించడంతో ఇదేమని ప్రేక్షకులు అడిగిన సరైన సమాధానం ఇవ్వకుండా ఇష్టమైతే సినిమా చూడండి లేకుంటే వెళ్లిపోండి అని వారిపై దూషణలకు దిగినట్లు విశ్వసనీయ సమాచారం. పట్టణంలో థియేటర్ వారు అధిక రేట్లు విక్రయిస్తున్న విషయం అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కుటుంబ సభ్యులతో ఆహ్లాదం కోసం సినిమాకి వెళితే థియేటర్ సిబ్బంది ప్రేక్షకులకు టికెట్లపై కాకుండా అదేవిధంగా తినుబండారాలపై ఇష్టానుసాను రీతిలో ఎమ్మార్పీ కంటే అధిక రేట్లు వసూలు చేస్తూ దోచుకోవడం పట్ల దారుణమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. థియేటర్ వారు విక్రయించే తినుబండారాలు మున్సిపల్ అధికారులు తనిఖీలు చేయాలని పలువురు ప్రిన్సిపల్ కమిషనర్ ను పలువురు అనుకుంటున్నారు. ప్రేక్షకుల వద్దఅధికంగారేట్లు వసూలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు థియేటరను తనిఖీలు చేయక పోవడంపట్ల అధికారులకు ఏమైనా మామూళ్లు అందుతున్నాయి ఏమో అని పట్టించుకోవడం లేదని ప్రేక్షకులు పలువురు ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూన్నారు. ఇప్పటికైనా అధికారులు సినిమాథియేటర్ని తనిఖీ చేసి ప్రేక్షకులు అధిక రేట్లను విక్రయించి ప్రేక్షకులను దోచుకుంటున్న యజమాని థియేటర్ పై చర్యలు తీసుకోవాలని పలువురు అదేవిధంగా టికెట్లపై రేట్లను ముదిరించే విధంగా థియేటర్ యాజమాన్యం చర్యలు చేపట్టాలన్నారు.







# రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబుకే చెల్లు

### కూటమి ప్రభుత్వం అరాచక పాలన ప్రభుత్వం
### మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం అని, కుటుంబ ప్రభుత్వం అరాచక పాలన ప్రభుత్వం నడుస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేని ఘనత ఒక చంద్రబాబుకే దక్కుతుందని మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గత రెండు నెలల క్రితం వైఎస్ అభిషేక్ రెడ్డి మృతి చెందడంతో శనివారం ఆయన వైయస్ మదన్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపద్ధపు హామీలతో గద్దెనెక్కి రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. 2014,2024 ఎన్నికల సమయంలో తప్పుడు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. అలాగే విద్యుత్ చార్జీలు పెంచడంతో అటు రైతులు ఇటు ప్రజలు చాలా ఇబ్బందులు పడే ఇబ్బందులు చూడలేక వైకాపా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఒక కుతంత్రపు ప్రభుత్వమని, విద్యార్థులకు ఫీజు రిమెంబర్ మెంట్స్ ఒకాయిలు విడుదల చేయలేదన్నారు వైకాపా పార్టీ ఈనెల ఐదున ప్రభుత్వం పై పోరాట దీక్ష చేపట్టనుందన్నారు. చంద్రబాబు మోసాలను రాష్ట్ర ప్రజలు ఎండగడతారని,ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్రమంతా వైకాపా అత్యధిక సీట్లు సాధించి మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకుందామన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణ- దేశ రక్షణ కోసం కాశీకి మహా పాదయాత్ర

## పాదయాత్ర మార్గదర్శి ఎంవీ శేషయ్య స్వామి



పులివెందుల, మేజర్‌న్యూస్ : ధర్మ రక్షణ ,దేశ రక్షణ, మానవాళి సంరక్షణ, సర్వేజనా సుఖినోభవంతు అన్న నినాదంతో కాశీకి మహా పాదయాత్ర ప్రారంభించినట్లు పాదయాత్ర మార్గదర్శకులు మదూరు వెంకట శేషయ్య స్వామి(ఎన్ వి శేషయ్య స్వామి) పేర్కొన్నారు. పులివెందుల శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం కాశీ మహా పాదయాత్ర బృంద సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మహా పాదయాత్ర పథ నిర్దేశకులు మదూరు వెంకట శేషయ్య స్వామి మాట్లాడుతూ సకల మానవాళి శాంతితో జీవనం సాగించాలని, హిందూ ధర్మాన్ని సంరక్షించాలని ,ధర్మ ప్రచారమే ధ్యేయంగా దేశ రక్షణకు తోడ్పాటు అందించేందుకు స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఎందరో మహానుభావులు జగద్గురు శంకరాచార్యులు, స్వామి వివేకానంద ఇతర మహనీయులు చేపట్టిన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని కాశీ విశ్వేశ్వరుని సన్నిధికి ఈ పాదయాత్రను చేపట్టినట్లు వెల్లడించారు. ఈ పాదయాత్ర ద్వారా ధర్మరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. తనతో పాటు పాదయాత్రలో పాల్గొంటున్న వారు కూడా ధర్మ పరిరక్షణ కోసం పాటుపడే వారేనని వివరించారు. పులివెందుల నుంచి కాశీ మహా పాదయాత్ర ప్రారంభించిన పాదయాత్ర బృందం మొదటి రోజు బలపనూరు, అంకాలమ్మ గూడూరు, కసనూరు సింహాద్రిపురం, లావనూరు, కొండాపురం వరకు తమ పాదయాత్రను కొనసాగించారు.

### పాదయాత్రకు పలువురి సంఘీభావం.

కాశీ మహా పాదయాత్ర బృందానికి పలువురు తమ సంఘీభావం తెలియజేశారు. పులివెందులకు చెందిన శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమ నిర్వాహకులు ఆనిమేల రామ్మోహన్ ,దీనబంధు ట్రస్ట్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, డిప్యూటీ సర్వేయర్ ఆఫీసర్ నాగరాజు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ సర్వేశ్వర్ రెడ్డి, తుంగభద్ర హెచ్ ఎల్ సి కెనాల్ ప్రాజెక్ట్ అధ్యక్షులు జోగి రెడ్డి, లింగాలకు చెందిన డ్రిప్ కంపెనీ యజమాని కేశం రెడ్డి నాగ కృష్ణారెడ్డి, తదితరులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావాన్ని ప్రకటించారు. కసనూరులో పాదయాత్ర బృంద సభ్యులు శివయ్య గారి సాంబశివారెడ్డి పాదయాత్ర బృందానికి గ్రామస్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాశి మహా పాదయాత్రలో పులివెందులకు చెందిన రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు ఇరగం రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కసునూరు చెందిన శివయ్య గారి సాంబశివారెడ్డి, ఎర్రగుంట్ల కు చెందిన వడునూరు రవికుమార్ రెడ్డి, తొండూరు మండలం మదూరుకు చెందిన గొల్లపల్లి శ్రీనివాసులు ,ఎల్లనూరు మండలం పాత పల్లెకు చెందిన మిద్దె నారాయణరెడ్డి, తొండూరు మండలం తోడేవారిపల్లెకు చెందిన మోపూరి శ్రీకాంత్, అంకాలమ్మ గూడూరు కి చెందిన నిత్యానంద రెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు. నిత్యానంద రెడ్డి అప్పటికప్పుడు పాదయాత్ర బృందాన్ని చూసి స్వచ్ఛందంగా వారి వెంట చెప్పులు లేకుండా పాదయాత్రలో పాల్గొనటానికి ముందుకు రావడం విశేషం.కాశీ మహా పాదయాత్రకు ఆయా గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారు. పాదయాత్ర బృంద సభ్యులకు పళ్ళు పలహారాలు ,ఆతిథ్యాన్ని అందజేశారు.

# వాడ వాడలా పించన్లు పంపిణీ

### కమిషనర్ జగన్నాథం



కమలాపురం,మేజర్‌న్యూస్: కమలాపురం నగర కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం సామాజిక పెన్షన్ల పంపిణీ చురుగ్గా కొనసాగింది. సచివాలయ సిబ్బందితో కలిసి పట్టణంలోని వృద్ధాప్య పింఛన్లు వితంతు మరియు వికలాంగుల పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పంచాయతీ కార్యదర్శిలు సకాలంలో పంపిణీ చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ జగన్నాథం,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూలిన చెట్టు. వ్యక్తి మృతి..



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ప్రస్తుత కాలంలో ప్రమాదం ఎటువైపు నుంచి ఎలా ముంచుకొస్తుందో చెప్పలేని పరిస్థితి. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా ఎదుటివారి ఏమరుపాటుతోనో , అజాగ్రతతోనో , నిర్లక్ష్యంతోనో, మన పట్ల విధిరాతనో తెలియదు కానీ మన ప్రమేయం లేకుండానే ప్రమాదాల బారిన పడవలసి వస్తుంది అలాంటి సంఘటనే ఖాజీపేటలో శనివారం నాడు జరిగింది . ఖాజీపేట మైదుకూరు ప్రధాన రహదారిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఎవరో ఆకతాయి రోడ్డు పక్కనున్న ఒక చెట్టు కింద నిప్పు పెట్టి వెళ్ళాడు. ఆ నిప్పు ఆ చెట్టుని మొదలు నుండి దహించి వేస్తూ కొద్దిసేపటి తర్వాత అదే దారిన వెళుతున్న కె.బుడ్డాయపల్లి గ్రామానికి చెందిన నాగేశ్వరరావు పైన పడింది దాంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి . దీంతో నాగేశ్వర రావు 55 ని హైవే అంబులెన్స్ లో కడప రిమ్స్‌కు తరలించారు రిమ్స్ లో చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు

# దాతల సహకారంతో కృష్ణం పల్లి పాఠశాలకు కంచె ఏర్పాటు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్** : పుల్లంపేట మండలం టీ కమ్మపల్లి పంచాయితీ కృష్ణం పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు దాతల సహకారంతో 50 వేల రూపాయలు ఖర్చుపెట్టి కంచె వేయించడం జరిగింది. సహకరించిన దాతలు నారే .చలపతి , బాలిపోగు శివకృష్ణ, నారే .కృష్ణ కుమార్ ,ఆకేపాటి .మురళి, నారే విశ్వనాథ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.వి. రమణమూర్తి. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుం టామని చెప్పడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సివి రమణమూర్తి సహోపాధ్యాయులు విశ్వనాధులుమాట్లాడుతూ గ్రామస్తుల సహకారం ఉంటే ప్రతి కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా పూర్తి చేయవచ్చని చెప్పడం జరిగింది .ఈ సందర్భంగాదాతలదాతృత్వానికిప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు పాఠశాల చైర్మన్ పసుపులేటి రవి ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాఠశాల తరఫునధన్యవాదాలుచెప్పడంజరిగింది.పాఠశాలనుసుందర నందనవనంగా మారుస్తామని యూత్ మెంబర్స్ ,గ్రామ పెద్దలు చెప్పడం జరిగింది.

# ఫిబ్రవరి 7వ తేదీ చివరి రోజు ఓబీసీ, ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు చంద్రన్న స్వయం ఉపాధి క్రింద సబ్సిడీ రుణాలు

ఎంపీడీవో నాగార్జున



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య: కోడూరు మండలం ఓబీసీ, ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు చంద్రన్న స్వయం ఉపాధి క్రింద సబ్సిడీ రుణాలకు సంబందించిన నోటిఫికేషన్ విడుదల చేసిందని ఎంపీడీవో సీహెచ్ నాగార్జున రావు తెలిపారు. జనవరి 31వతేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ చివరి తేదీ అని ఆన్లైన్లో (ఓబీఎంఎంఎస్)లో అప్లై చేసుకోవాలని, అప్లికేషన్తో పాటు ఆధార్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్ ఆన్లైన్లో ఉంచాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# జ్యోతి లెప్రసీవాసులకు కళ్లద్దాల పంపిణీ

**రైల్వే కోడూరు(రూరల్) మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలంలోని జ్యోతి లెప్రసీ కాలనీ వాసులకు కంటి చూపు సక్రమంగా లేని వారికి రాజంపేట వారి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమయంలో 36 మందికి కంటి పరిక్షలు చేయగా వారికి ఉచిత కళ్ళ అద్దాలను పంపిణీ చేసినట్లు హెల్పింగ్ హ్యాండ్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఇటీవల కాలంలో కంటిచూపు సక్రమంగా కనపడడం లేని వారికి అక్కడే కళ్ళద్దాల పరీక్షలను చేసి వైద్యులు శానే శేఖర్, సిబ్బంది హెల్పింగ్ హ్యాండ్ ప్రతినిధులు వెంకటరమణ శివాజీ మణి తదితరులు పాల్గొన్నారు.




# చౌడేశ్వరి సర్కిల్‌లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా జన్మదిన వేడుకలు





– కమలామర్రి కృష్ణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్,అన్నదానం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ ప్రజలతో ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా నిరంతరం మమేకమవుతున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు.శనివారం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా చౌడేశ్వరి సర్కిల్ నందు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యేకి కమలామర్రి కృష్ణ ఆధ్వర్యంలో పూలమాల,శాలువతో ఘన స్వాగతం పలికారు.అనంతరం కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేపనితీరుఅమోఘంగాఉందని,సమర్థవంతంగాపనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులకే కాకుండా బిజెపి,జనసేన పార్టీల నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ మంచితనానికి మారుపేరుగా నిలుస్తున్నారని కొనియాడారు.ప్రజల అభ్యున్నతికి అనునిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే జహాపై చౌడేశ్వరి దేవి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రజలకు పెద్దఎత్తున అన్నదానంచేశారు.ఈ కార్యక్ర మంలో మోడెం సిద్ధప్ప,రామిశెట్టి నీలకంఠ, రామిశెట్టి రెడ్డి కేశవ,రత్నమయ్య, వేణుగోపాల్,జగదీష్,ఆంజనేయులు,యర్రబల్లి వెంకట రమణారెడ్డి,డ్యాన్స్‌రెడ్డెప్ప,బండిపవన్‌కుమార్,వేమయ్య,రెడ్డిశేఖర్, చౌడయ్య, వార్డెన్‌వెంకటేష్,సుబ్బరామయ్య,సురేష్,గణేష్,గంగాధర్‌తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసిన శ్రీరామ్ చినబాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాయచోటి నియోజకవర్గం,సంబేపల్లెలో శనివారం జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెలుగు యువత రాష్ట్ర అధ్య క్షులు శ్రీరామ్ చినబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.అదేవిధంగా నియోజక వర్గం సమస్యలను పరిష్కరించాలని,పార్టీ కోసంకష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపునివ్వాలని కోరగా,అందుకు సీఎం సానుకూలంగా స్పందించారని ఆయన వెల్లడించారు.శ్రీరామ్ చినబాబు వెంట టిడిపిరాజంపేట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు ఉన్నాడు.

# ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన భువనేశ్వరి సత్య

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే షాజహాన్ బాషా పుట్టినరోజు వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా నీరుగట్టువారి పల్లెకి చెందిన బిజెపి నాయకులు భువనేశ్వరి సత్య పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతోసత్కరించిజన్మదినశుభాకాంక్షలుతెలిపారు.ఈసందర్భంగా భువనేశ్వరి సత్య మాట్లాడుతూ ఎమ్మెల్యే జహా సమర్ధవంతంగా పనిచేస్తూ నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. బిజెపి, జనసేన,టిడిపి నాయకులకుసమప్రాధాన్యతనిస్తూవారిసమస్యలపరిష్కరిస్తూఅండగా నిలుస్తున్నారని,ఇదిఆయనమంచితనానికి నిదర్శనమన్నారు.ప్రజలుతనకిచ్చిన అవకాశాన్నిచక్కగాసద్వినియోగంచేసుకొనిఓవైపునియోజకవర్గం అభివృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని కితాబునిచ్చారు.



# ఎమ్మెల్యేపై అభిమానం చాటుకున్న మంజునాథ్

– చైతన్య సంస్థ చిన్నారులకు అల్పాహారం ఏర్పాటు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే షాజహాన్ బాషాపై టిడిపి నాయిబ్రాహ్మణ సంఘం విభాగం నాయకులు,ఎమ్మెల్యే వీరాభిమాని మంజునాథ్ తన అభిమానాన్ని చాటుకున్నారు. శనివారం షాజహాన్ బాషా పుట్టినరోజుని పురస్కరించుకొని పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య సర్వీస్ సొసైటీ చిన్నారుల నడుమ కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశాడు.ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు మంచి చేయాలనే తపన,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు.అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఆయన పరిపాలిస్తున్న తీరుఅమోఘమన్నారు.ఆయన ఎమ్మెల్యే గా ఉండడం నియోజకవర్గం ప్రజల అదృష్టమన్నారు. ఆయన నేతృత్వంలో నియోజకవర్గం నియోజకవర్గ మరింత అభివృద్ధిసాధిస్తుందనిధీమావ్యక్తం చేశారు.మంజునాథకుచైతన్యసర్వీస్‌సొసైటీనిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో నరేంద్ర, బాబాయ్, హరి,ఖాదర్,మహేష్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టినరోజు వేళ పెద్దఎత్తున అన్నదానం



– క్రిస్టియన్ విభాగం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్ బాబు వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టిడిపి క్రిస్టియన్ విభాగం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్ బాబు ఆధ్వర్యంలో స్టానిక రామారావు కాలనీ ఆటో స్టాండ్ వద్ద ఎమ్మెల్యే షాజహాన్ బాషా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి ప్రజలకు టీలు ఉచితంగా పంపిణి చేశారు. మధ్యాహ్నం పేదలకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.అదేక్రమంలో పాస్టర్లు ఎమ్మెల్యేకిశుభాకాంక్షలుతెలుపుతూఆయురారోగ్యాలతో ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు జునైద్ అక్బరికి ఘనంగా స్వాగతం పలికి శాలువ, పూలమాలతో సన్మానించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు మాట్లా డుతూ తమ తండ్రి పుట్టినరోజు వేడుకలను పండుగలా నిర్వహిం చడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.అదేస్ఫూర్తితో పార్టీ అభివృద్ధి కోసం సమన్వ యంతో పనిచేస్తామని పిలుపునిచ్చారు.జాన్ బాబు మాట్లాడుతూ తమ విజ్ఞప్తి మేరకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తనయుడుకి కృతజ్ఞతలు తెలి పారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యేతో కలసి పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జాఫరున్నీషా,వినోద్,సుధాకర్,విజయ్ కుమార్, రఘు,సయ్యద్ పీర్,హుసేన్ వలి,పాస్టర్లు సుధాకర్ రావు, విజయ్ కుమార్,పౌల్, దేవమణి, దివాకర్, సోలోమెన్, శేఖర్,విజయమ్మ,నాగమణి,పాల్గొన్నారు.

# వై.వి. సుబ్బారెడ్డిని కలిసిన ఆర్‌సిడిఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి



పులివెందులఅర్బన్, మేజర్ న్యూస్ : పులివెందులలో పార్లమెంటు సభ్యులు వైవి సుబ్బారెడ్డిని రెడ్డి కమ్యూ నిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యర్ర పురెడ్డి సురేందర్ రెడ్డి కలిసి ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న రెడ్లపై దాడులు, రెడ్లకు జరుగుతున్న అన్యాయాలను ఆర్థికంగా ఇబ్బందులను, విద్యా ఉద్యోగ అవకాశాల గురించి రెడ్లకు సహాయము జరిగేటట్లు చూడాలని ఆంధ్రప్రదేశ్ వైయస్సార్సీపి పార్లమెంటు సభ్యుడు, తిరుమల తిరుపతి దేవస్థానం మాజి చైర్మన్ అయినా వై.వి. సుబ్బారెడ్డిని శనివారం పులివెందులలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు వినతి పత్రం సమర్పించి రెడ్డి సమస్యల గురించి వివరిస్తూ రెడ్ల పై పెడుతున్న తప్పుడు కేసుల గురించి రెడ్లు వైయస్సార్సీపి పార్టీకి చేస్తున్న సేవలు గురించి, పేదల రెడ్ల స్థితిగతుల గురించి క్షుణ్ణంగా వై.వి.సుబ్బారెడ్డికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈసారి రెడ్లంతా కలిసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకుంటామని వై వి సుబ్బారెడ్డికి తెలపడం జరిగింది వై వి సుబ్బారెడ్డి మన రెడ్లకు మద్దతుగా ఉంటానని చెప్పడం జరిగిందన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లి న్యాయం జరగడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చాడు.

# ఘనంగా టీడిపి సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



వేంపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగారెడ్డి జయచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. శనివారం వేంపల్లి లోని ఆయన స్వగృహం వద్ద భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. వేంపల్లి మండల టిడిపి నాయకులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు జీవీ రమణ, పట్టణ అధ్యక్షుడు ఆర్ వి రమేష్ ,పూల బక్షు యుగంధర్ ,ముల్లంగి భాస్కర్ రెడ్డి ,సింగారెడ్డి ఓబుల్ రెడ్డి, ఏమి రెడ్డి కృష్ణారెడ్డి, చైతన్య మహేంద్ర ,కామిశెట్టి సతీష్, కోనేటి మహేష్, పోతిరెడ్డి శివకుమార్, కంతురి వెంకటేష్, ప్రకాష్ ,విజయ్ కుమార్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కసునూరు గ్రామం నుంచి కాశి పాదయాత్ర



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండలం కసురు గ్రామం నుండి కాశి మహాయాత్ర శనివారం మధ్యాహ్నం నుండి ప్రారంభం కాగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాటిలో భాగంగా గ్రామానికి చెందిన శివయ్య గారి సాంబశివారెడ్డి అంకాలమ్మ గూడూరు నిత్యానంద రెడ్డి ఎర్రగుంట్ల రవి కుమార్ ముద్దనూరు శ్రీనివాసులు పార్లపల్లి నారాయణరెడ్డి తొండూరు శ్రీకాంత్ లు పాదయాత్ర భక్తులచే పాల్గొన్నారు. పులివెందుల శ్రీమద్ భగవద్గీత ధర్మ ప్రచార సమితి సలహాదారుడు మదూరు వెంకటేశ్వర పులివెందుల విశ్రాంతి ఉపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ మహా పాదయాత్ర 1650 కిలోమీటర్లు 45 రోజుల పాటు కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మా రెడ్డి జోగి రడ్డి పాతపల్లి సర్పంచ్ నాగార్జున రెడ్డి భక్తులు తదితరులు పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు.

# ఆర్కే వ్యాలీలో ఆర్08 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## ట్రిపుల్ ఐటీ అధికారులతో కలిసి మొక్కలు నాటిన పూర్వ విద్యార్థులు





వేంపల్లి మేజర్‌న్యూస్: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో చదివిన ఆర్08 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కంప్యూటర్ ల్యాబ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ కష్టసుఖాలను పంచుకున్నారు. వారి రాకతో ఆర్కే వ్యాలీ క్యాంపస్ ఆవరణం కళకళలాడింది కంప్యూటర్ సెంటర్ దగ్గర మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీయూకేటీ రిజిస్టర్ అమరేంద్ర కుమార్ వైస్ ఛాన్సర్ విజయ్ కుమార్, ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ,ఒంగోల్ డైరెక్టర్ భాస్కర్, శ్రీకాకుళం డైరెక్టర్ బాలాజీ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణ పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు మంచి సాంకేతిక విద్యను అందించడానికి ఆర్జీయూకేటీ స్థాపించబడిందని ఆర్జీయూకేటీ వలన పూర్వ విద్యార్థులు జీవితంలో స్థిరపడ్డారని కొత్త టెక్నాలజీలు కోర్స్ గైడెన్స్ ,ప్లేస్మెంట్స్ మొదలైన వాటిలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వాలని పూర్వ విద్యార్థులను అభ్యర్థించారు . అనంతరం పూర్వ విద్యార్థులు తమ తమ గత అనుభవాలను ఒక్కొక్కరుగా పంచుకున్నారు మరియు వారికి విద్యను బోధించిన ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్ ఉపాధ్యాయ సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ప్రతి డిపార్ట్మెంట్ భవనాన్ని సందర్శించి తమ అనుభవాలను మెలకువలను క్యాంపస్లో ప్రస్తుతం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులతో అధ్యాపకులతో పంచుకున్నారు. ఆర్కే వ్యాలీ లలిత కళా విభాగం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పూర్వ విద్యార్థులను అలరించాయి ఈ కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్ ఆర్కే వ్యాలీ మరియు ఒంగోలు అకాడమిక్ డీన్లు డాక్టర్ రమేష్ కైలాస్ మరియు రూపాస్ కుమార్ , పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎండి రఫీ, ఆర్జీయూకేటీ మరియు ఒంగోలు క్యాంపస్ లోని ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బీమా రంగంలో 100శాతం ఎఫ్డిఐ నష్టదాయకం

## సమ్మె కైనా మేము వెనకాడం - ఎల్ఐసి ఉద్యోగుల సంఘం



కడప సిటీ మేజర్ న్యూస్: ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారు ప్రకటించిన మేరకు, బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పరిమితిని 74 శాతం నుండి 100శాతం కు పెంచడం బీమారంగానికి, పాలసీదారులకు మేలు చేయదు. 100శాతం ఎఫ్డిఐ అంటే అర్థం - స్వదేశీ భాగస్వామి కంపెనీ లేకుండానే - ఒక విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీ భారత దేశంలో నేరుగా ఏర్పాటు కావడం. ఇదే జరిగితే భారతదేశంలో 1956 కు ముందు పాలసీదారులను ముంచేసిన మోసాలు పునరావృతమవుతాయి. గ్రామీణ ప్రాంతాలకు కూడా బీమా రక్షణ విస్తరింపజేసి, పాలసీదారులకు చెల్లింపులు బాధ్యతగాను, సకాలంలోనూ చేస్తూ, దేశాభివృద్ధికి నిధులను అందిస్తున్న ఎల్ఐసి ని పరోక్షంగా ఈ నిర్ణయం దెబ్బతీస్తుందిదని కడప డివిజన్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ. రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం 74శాతం పరిమితి ఉన్న ఈ పరిస్థితిలో కూడా, కొత్తగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆ మేరకు కూడా వచ్చింది లేదు, ఉపాధి అవకాశాల్ని సృష్టించింది లేదు, బీమా రక్షణను గ్రామీణ ప్రాంతాలకు అదనంగా విస్తరించింది లేదు, దేశాభివృద్ధికి సహకారం అందించింది లేదు. మరి ఎందుకని 100శాతం ఎఫ్డిఐని అనుమతిస్తున్నారు. ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం దగ్గర సమాధానం లేదని, అఖిల భారత బీమా ఉద్యోగ ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) ఆధ్వర్యంలో ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో బీమా రంగంలో ఎఫ్‌డిఐ పెంచుతూ బీమా చట్ట సవరణ బిల్లు తీసుకొచ్చే అవకాశం ఉందని మేము అనుకుంటున్నాం. అదే జరిగితే మేము సమ్మెకైనా వెనకాడమన్నారు.

# ముండ్లపాటి ప్రసాద్ రావుకు తెలంగాణ రాష్ట్రంలో ఘన సన్మానం



కలసపాడు, మేజర్‌న్యూస్:కలసపాడు మండలంలో మారుమూల గ్రామమైన నల్ల గుంట పల్లి భజన పుల్లయ్య అంటే ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలే కాకుండా హిందూ దేశమంతా ఆయన పాడిన సీతారామ చెక్కభజనల గీతాల వల్ల అందరి గుండెల్లో ఇమిడిపోయాడు అనడంలో సందేహం లేదు. ఈయనకు మొట్టమొదటిగా ఎన్టీ రామారావు చేతుల మీదుగా, అవార్డును తీసుకున్నారు. తరువాత నేదురుమల్లి జనార్దన్ రెడ్డి తో, మరి చెన్నారెడ్డి తో, తదుపరి హంస అవార్డు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఆయన వారసత్వ ఫలితంగా నేడు హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఎస్. భజన పుల్లయ్య అల్లుడైన ముండ్లపాటి ప్రసాద్ రావు లలిత కళాభిరామ పించం 2025 అవార్డుకు అర్హత సాధించడం గొప్ప విశేషమని బ్రహ్మంగారిమఠం విచారణ గురువులు పసుపుల శ్యామ్ మరియు పోరుమామిళ్ల హెూలీ రోజరీ ప్రిన్సిపల్ గుడిసినపల్లి, సుధాకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, అతి ప్రాచీన సంప్రదాయమైన చెక్కభజన కలను 50 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటాన్ని సాధించిన ఈయనను అభినందించడం మేము చేసుకున్న పూజాఫలం అని వారు తెలిపారు. అలాగే వారి అల్లుడు కూడా చిన్నతనము నుండి ఆటపాటల యందు మామ అడుగుజాడల్లో నడుచుకుంటూ ఇప్పుడు రవీంద్రభారతిలో అవార్డు తీసుకోవడం గొప్ప విశేషమని వారు తెలిపారు. అనంతరం ఇరువురిని వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోట్లపల్లి గ్రామస్తులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో కడప ఉక్కుకు నిధులు కేటాయించకపోవడం దారుణం: డివైఎఫ్ఐ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కడప ఉల్కుకు నిధులు కేటాయించకపోవడంతో కడప ఉక్కుపై కేంద్రానికి వున్న చిత్తశుద్ధి అర్థం అవుతుందని జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలలో హామీ అయిన కడప ఉక్కు గడిచిన ఇన్ని సంవత్సరాలలో బడ్జెట్‌లలో నిధులు కేటాయించలేదని కనీసం ఈ సారి అయినా కేంద్ర బడ్జెట్ లో కడప ఉక్కు కు నిధులు ఇస్తారేమోనని రాష్ట్ర ప్రజానీకం, అలాగే రాయలసీమ,కడప జిల్లా ప్రజానీకం ఆశగా ఎదురుచూసే వారికి కేంద్రం మరోమారు మొడిచేయి చూపించింది అన్నారు. రాయలసీమ ప్రాంతానికి సంజీవని అయిన కడప ఉక్కు పై కేంద్రం వివక్షత చూపడం దారుణం అన్నారు. ఇటు రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్ష పార్టీల ఎంపీలు సైతం కడప ఉక్కుకు అన్యాయం జరుగుతూ వుంటే మాట్లాడకపోవడం దారుణంగా వుంది అన్నారు. ఇక్కడి ప్రాంత నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నరని అన్నారు. కేవలం కడప ఉక్కు ఒక ఎన్నికల స్టంట్ లాగా మిగిలిపోతుందని ఎన్నికలు వచ్చినప్పుడే కడప ఉక్కు గురించి మాట్లాడుతారు కానీ తర్వాత మరిచిపోతారు అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. రాష్ట్ర ఎంపీ లకు అధికార,ప్రతిపక్షాల పార్టీలకు చిత్తశుద్ధి వుంటే పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కు కు నిధులు రాబట్టాలని అన్నారు.

## 22 నుండి 24 వరకు కడపలో ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభ జయప్రదం చేయండి

### గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి



కమలాపురం, మేజర్‌న్యూస్ : నిత్యం కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ శాశ్వత విముక్తికై కృష్ణా జలాల సాధన కోసం సాగిన సమరసిల పోరాటాలకు పాలక ప్రభుత్వాలు చేపట్టిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, రాజోలి, వెలుగొండ ప్రాజెక్టుల పూర్తి ద్వారా ప్రతి గ్రామానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు సహకారం చేయడంలో చిత్తశుద్ధి లోపించిందని మరో మారు ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు ఫిబ్రవరి 22 నుండి 24 వరకు కడప లో జరుగు రాయలసీమ నెల్లూరు ప్రకాశం ఉమ్మడి జిల్లాల ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభ జయప్రదం చేయాలని స్థానిక కమలాపురంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలో తగినంత వర్షపాతం నమోదు కాక ప్రతి ఏటా కరువు బారిన పడి చేసిన అప్పులు తీర్చలేక అవమాన భారంతో రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని గ్రామ సీమలు ఉపాధి లేక వలస పోతున్నారని అతివృష్టి అనావృష్టికి శాశ్వత పరిష్కారమైన కృష్ణా జలాలు రాయలసీమకు మళ్లించాలని ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేశారన్నారు. పోరాటాల ఫలితంగా చేపట్టిన ప్రాజెక్టులు నాలుగు దశాబ్దాలు దాటుతున్న ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం నికరజలాలను కోల్పోవలసి వచ్చింది అన్నారు. మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును ఆధారంగా చేసుకొని నిర్మాణంలో ఉన్న గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ ప్రాజెక్టులకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అయింపులు చేయకుండానే మిగులు జలాలను కూడా లెక్క గట్టి మూడు రాష్ట్రాలకు పంపిణీ చేసి రాయలసీమపై మరణశాసనం చేసిందన్నారు. బ్రిజేష్ కుమార్ తీర్పు సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తుండగా కర్ణాటక ఎన్నికల ప్రయోజనాల కోసం బిజెపి ప్రభుత్వం ఎగువ భద్ర కు జాతీయ హోదా కల్పించడం, తెలంగాణ ఎన్నికల ప్రయోజనాల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నీటిని పునసమీక్ష చేస్తూ వివాదాస్పద బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు కట్టబెట్టడం, రాయలసీమ దుర్భిక్ష రహిత ప్రాంతం కోసం చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఎన్జీటీ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేయించడం బట్టి చూస్తే నీటి వివాదాలను పరిష్కారం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం నీటి వివాదాలను మరింత జటిలం చేసే స్వార్థ రాజకీయాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధుల కేటాయింపులో తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తూ అంచనా వేయాలను అమాంతం పెంచుకుంటూ ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే కొత్త ప్రాజెక్టుల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. హక్కులు అవకాశాలను కోల్పోయి దగా పడ్డ వెనుకబడ్డ రాయలసీమ రైతాంగ మరోమారు నష్టపోకుండా ఉండేందుకు మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నది అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ప్రాజెక్టుల మహాసభకు నీటిపారుదల రంగ నిపుణులు, రైతు సంఘం జాతీయ నేతలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్, కె సిబాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అభి ట్రస్ట్ చైర్మన్ ఎన్ విజయబాబుకు ఉత్తమ సేవా పురస్కారం

### బృందావనం స్ఫూర్తి వృద్ధాశ్రమ చైర్మన్ బాలసుబ్బయ్య



కమలాపురం, మేజర్‌న్యూస్ : చైర్మన్మ చైర్మన్లాపురంలోని అబి చారిటబుల్ ట్రస్ట్‌కు కడప నగరంలో బృందా స్ఫూర్తి వృద్ధాశ్రమం పదవ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం చింతకొమ్మదిన్నెలోని బృందా స్ఫూర్తి వృద్ధాశ్రమంలో ఉత్తమ సేవ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.విజయబాబు తన ట్రస్ట్ ద్వారా చేసిన సేవలను మండల, పరిసర ప్రాంతాల ప్రజలకు విశిష్ట సేవలందించినందుకు గుర్తించి బృందా స్ఫూర్తి వృద్ధాశ్రమం నిర్వాహకుడు బాలసుబ్బయ్య, జిల్లా యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి సాయి గ్రేస్ ,కడప జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు చిత్తా రవిప్రకాష్ రెడ్డి, ఏటూరు రామ చంద్రారెడ్డి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలను కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని చింతల గ్రామ ప్రజలు డిమాండ్



జమ్మలమడుగు,మేజర్‌న్యూస్:కడప జిల్లా జమ్మలమడుగు మండలం చిటిమిటి చింతల గ్రామ వాసులుకు 2007 సంవత్సరంలో బ్రాహ్మణి స్టీల్ ఫ్యాక్టరీ ఒప్పందంలో భాగంగా సుమారు అప్పటి ప్రభుత్వం 150 కుటుంబాలకు పునరావసంలో భాగంగా కొత్త రోడ్డు లోని సర్వే నెంబర్ 79-1 మరియు సర్వేనెంబర్ 80-1 వేమ గుంటపల్లి, సర్వేనెంబర్ 71 అంబవరం తేది -15-10-2008 లో ఒక్కొక్క కుటుంబానికి 5 సెంట్లు స్థలాన్ని ప్రభుత్వం కేటాయించబడింది. కొత్త రోడ్డు దగ్గర టూ లైన్ నంద్యాల టు జమ్మలమడుగు మీదుగా చిటిమిటి చింతల సంబంధించిన లే అవుట్ లలో 70 నుండి 100 మంది కుటుంబాలకు ప్లాట్లు నేషనల్ హైవే రోడ్డుకు ప్లాట్ల మీదుగా వేయడం జరిగినది. అయితే బాధితులకు సంబంధించిన అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని, ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదని, ఇంటి స్థల బాధితులు పేర్కొంటున్నారు. సంబంధించిన అధికారులు ప్లాట్లు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని శనివారం ఉదయం నేషనల్ హైవే లైన్ లో ఇంటి స్థలాలను కోల్పోయిన బాధితులు ప్రభుత్వం తమకు ఇచ్చిన పట్టాలతో చెయ్యాలని న్యాయ నిరసన కార్యక్రమం చేపట్టారు. తాము గిరిజన తెగకు చెందిన వారమని, తాము ఇప్పటికి పేదరికం లోనే మగ్గుతున్నామని, రెక్కడితే డొక్కాడని పరిస్థితి మాది, ఇప్పటికి ఇంటి పట్టాలిచ్చి దాదాపు 17 సంవత్సరాలు అయినది, ఇండ్లు కోల్పోయిన వారికి డబ్బులు ఇస్తానన్న ప్రభుత్వం అప్పట్లో ఇవ్వక, ఆర్థిక పరిస్థితులు సరిగా లేక ఇచ్చిన ప్లాట్లలో ఇల్లు నిర్మించలేకపోయామని తెలిపారు. దయవుంచి అధికారులు న్యాయం చేయాలని కోరుతున్నభాధితులు. ఈ నిరసన కార్యక్రమంలో లక్ష్మీ బాయి, గుణాలి బాయి, పీరమ్మ బాయి, నాగలక్ష్మి, పప్పా బాయి, బాలాజీ నాయక్, హరి కృష్ణ నాయక్, మూడే పీరా నాయక్, మూడే దస్తగిరి నాయక్,బుక్కే వెంకటేష్ ,మూడే రామ్మూర్తి నాయక్,మూడే బంటు నాయక్, మూడే రసూల్,నాయక్ బుక్కే లక్ష్మణ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## పులివెందుల సబ్ జైలు విజిట్

కడప మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జి. శ్రీదేవి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో పులివెందుల సబ్ జైలు సూపర్డెంట్, ప్యానల్ న్యాయవాది, పారా లీగల్ వాలంటరీ మరియు ఖైదీలు పాల్గొన్నారు..

# లక్షల డప్పులు - వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

– ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ



**కలికిరి మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, కో ఇన్చార్జులు ముల్లంగి రెడ్డప్ప, అమరాల వెంకటరమణ, ముదివేడు శ్రీనివాసులు మాదిగ కోఆర్డినేషన్లో కలిగిరి మండలం ఎమ్మెస్పీ నాయకులు గురు ప్రసాద్ అధ్యక్షతన శనివారం పీలేరు నియోజకవర్గం కలికిరి మండలంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ కేంద్రంగా జరుగు లక్షల డప్పులు –వేల గొంతులు విజయవంతం చేయడానికి సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా హాజరైన ఎమ్మార్పియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనం తరం అక్కడికి వచ్చిన మాదిగ డప్పు కళాకారులతో కలిసి డప్పులతో చాటింపు వేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభినవ అంబేద్కర్, మహాజన నేత మందకృష్ణ మాదిగ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టభద్దతకై గత 30 సంవత్సరాలుగా అలుపెరుగనిపోరాటం చేస్తున్నారని అందులో భాగంగానే గత ఆగష్టు 01వ తారీఖు న భారతదేశ అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీం కోర్ట్ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టభద్దత రాష్ట్రాలు చేసుకునే హక్కు ఉందని స్పష్టం చేసిందని రాష్ట్రాల్లో వర్గీకరణ పూర్తిగా అమలు పరుసుకొనే క్రమంలో మాదిగ, మాదిగ ఉపకులాల వైపు ప్రపంచం మొత్తం చూసే విదంగా మహాజన నేత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 07 న హైదరాబాద్ కేంద్రం గా జరుగు లక్షల డప్పులు – వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పీలేరు నియోజకవర్గం6 మండలాల నుండి మాదిగ, మాదిగ ఉపకులాల చదువుకున్న యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ డప్పు తీసుకునిహైదరాబాద్‌బీకితరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘం సీనియర్ నాయకులు సంగీతం రవిశ్వరయ్య, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు రాంబాబు, ఎర్రయ్యదండు రమణయ్య, నాగరాజ,యువసేన సీనియర్ నాయకులు ముస్తూరు విశ్వనాథ, పీలేరు మండలం చరణ్,నరసింహ, అన్నవరం, రాజశేఖర్, రాము, కలికిరి మండలం అంజి, సుందు రెడ్డప్ప, యువ నాయకులు మహేష్ శ్రీనివాసులు, ఆంజనేయులు,దిలీప్,దుర్గ, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, మహిళలు పద్మ,గీత, బుజ్జి, వాల్మీకిపురం మండలం నాయకులు సంగీతం చిన్న వెంకటస్వామి కే రమణ మంద చిన్నరామయ్య ఈశ్వరయ్య కృష్ణమూర్తి టేగల కోన రమణ,కె.వి పల్లి మండలం నాయకులు రాము రాజేష్ రమణ కలకడ మండలం హరిబాబుడప్పు కళాకారులు జమ్మలమడుగు వెంకటరమణ, మల్లయ్య వెంకటస్వామి చంద్రయ్య గురవయ్య రెడ్డప్ప రమణయ్య శ్రీనివాసులు వెంకటరమణ ఆనంద దేవపట్ల లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు

# దళితులపై వివక్ష చూపుతున్న అగ్రకులానికి చెందిన వ్యక్తి

– దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎంపిడిఓకి ఫిర్యాదు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,ములకలచెరువు మండలం,సోంపల్లి పంచాయతీ,అడవి నాయునిచెరువుపల్లిలో దళితుడైన అంజనప్పను తాగునీరు పట్టుకొనివ్వని అగ్రకులస్తుడైన శ్రీనివాసుల రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మొలకలచెరువు మండల ఎంపీడీవో హరినారాయణకి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మంచాల హరికుమార్ మాట్లాడుతూ దళితుడైన అంజనప్ప తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లి నీటిని పట్టుకోగా అగ్రకులస్తుడైన శ్రీనివాసులు రెడ్డి నా అనుమతి లేకుండా నువ్వు ఎలా పట్టుకుంటావు నీరు,నువ్వు ఒక తక్కువ కులం వాడివి అని ఇక్కడ నా అనుమతి లేనిదే నీరు పట్టరాదని కుల అహంకారంతో పట్టుకున్న నీటిని కింద పోసేయడం దారుణమన్నారు. ఎందుకు నీరు పారబోసినావని ప్రశ్నించిన అంజనప్పపై శ్రీనివాసులు రెడ్డి మరియు అతని కుటుంబీకులు మూకుమ్మడిగా రాడ్లతో దాడి చేసే ప్రయత్నం చేసిన అగ్రకులస్తులును పక్కనే ఉన్న గ్రామస్తుల చొరవతో ప్రాణాపాయం తప్పిందన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో దళితులకు త్రాగునీటిని పట్టుకునే స్వేచ్ఛ ఇవ్వాలని ఇలాంటి కుల వివక్షత చూపే అగ్రకులస్తులపై తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఫిబ్రవరి 5వ తారీఖున సంఘటనా స్థలానికి ములకలచెరువు ఎస్సైతో వచ్చి విచారించి ఇలాంటి కుల వివక్షత పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినదన్నారు. విచారణ జరిపి దళితులకు తగిన న్యాయం చేయని యెడల కార్మికులను మరియు ఇతర ప్రజాసంఘాల నాయకులను కలుపుకొని మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి డప్పు కళాకారుల జిల్లా నాయకుడు రెడ్డప్ప,సిపిఎం రైతు కూలీ సంఘం ఎండపల్లి వెంకటరమణ, సుబ్బన్న, జయకర, చంద్ర,ఎల్లప్ప,గోపాల్ నాయక్,ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# హాలో మాదిగ చలో హైదరాబాద్



**కలికిరి మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 07 న హైదరాబాద్ కేంద్రంగా జరుగు లక్షల డప్పులు –వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అభినవ అంబేద్కర్ మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కలికిరి మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మంద గురు ప్రసాద్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం పీలేరు నియోజకవర్గం కలికిరి మండలకేంద్రంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ కేంద్రంగా జరుగు లక్షల డప్పులు –వేల గొంతులు సాంస్కృతిక కార్యక్రమం విజయవంతం చేయడానికి సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండి కోట వెంకటేష్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం అక్కడికి వచ్చిన మాదిగ డప్పు కళాకారులతో కలిసి డప్పులతో చాటింపు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల వైపు ప్రపంచం మొత్తం చూసే విదంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పీలేరు నియోజకవర్గం 6 మండలాల నుండి మాదిగ, మాదిగ ఉపకులాల చదువుకున్న యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ డప్పు తీసుకుని హైదరాబాద్‌కి తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమనికి 6మండలాలలో ఎంఆర్‌పిఎస్ ,ఎంఎస్‌పి నాయకులు రాంబాబు ,అంజినేయలు , రెడ్డప్ప ,రవీశ్వర ,వెంకటరమణ,శ్రీనివాసులు,చరణ్,హరిబాబు,విశ్వనాథ,మహేష్ ,శ్రీనివాసులు, వెంకటరమణ,సుబ్రమణ్యం డప్పు కళాకారులు జమ్మలమడుగు వెంకటరమణ, మల్లయ్య ,వెంకటస్వామి ,చంద్రయ్య ,గురవయ్య, రెడ్డప్ప రమణయ్య, శ్రీనివాసులు,వెంకటరమణ,ఆనంద,దేవపట్ల లక్ష్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఐదురోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈసీఈ) వారు ఇంజనీరింగ్ పరిశ్రమ కోసం మాట్ ల్యాబ్ (మత్ ల్యాబ్) ఉపయోగించి ఆధునిక యంత్ర అభ్యాసం ఏ.ఐ పద్ధతులు అనే అంశంపై ఐదురోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె. ప్రేమ్ కుమార్ ఉత్పత్తి మేనేజర్,అర్కాన్స్ హైదరాబాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు పరిశోధనలను మార్చడంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ) మరియు మెషిన్ లెర్నింగ్ (ఎం.ఎల్)కు పెరుగుతున్న ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ముఖ్యంగా హెల్త్‌కేర్ – ఏఐ –ఆధారిత డయాగ్నస్టిక్స్, ప్రిడిక్టివ్ హెల్త్‌కేర్ బయోఇన్ఫర్మేటిక్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్ – ప్రిడిక్టివ్ నిర్వహణ,ప్రాసెస్ ఆప్టిమైజేషన్ మరియు ఖర్చు తగ్గింపు,స్మార్ట్ సిటీలు – ఏఐ –ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ,పర్యావరణ పర్యవేక్షణ ఇంధన సామర్థ్యం,విద్య అండ్ పరిశోధన – పరిశోధన పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడానికి విద్యారంగంలో ఏఐ/ఎంఎల్ యొక్క ఏకీకరణ,నైపుణ్య అభివృద్ధి అండ్ కెరీర్ వృద్ధి – వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ రంగంలో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడం వంటి అంశాలను ఈ కార్యక్రమంలో వివరించడం జరిగినంన్నారు. అధునాతన అల్గారిథమ్‌లను అమలు చేయడం,డేటాను విశ్లేషించడం మ్యాట్ ల్యాబ్ (మాట్లాబ్) ఉపయోగించి ఏఐ –ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో అధ్యాపకులు అనుభవాన్ని పొందారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనిన అధ్యాపకులకు సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్,ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్,అధ్యాపక కో–ఆర్డినేటర్ డాక్టర్ సుమన్ సౌరవ్,డాక్టర్ దేవాశిష్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు అధ్యాపకులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన పంతగాని

**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా రాయచోటి వచ్చిన సందర్భంలో రైల్వేకోడూరుటిడిపియువనాయకులు,రాష్ట్రసాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగానినరసింహప్రసాద్‌స్వాగతంపలికినవారిలోఉన్నారు. ఈ సందర్భంగాఅన్నమయ్య జిల్లాకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ల కార్యక్రమములో పాల్గొనడం శుభదాయకం అని,అదేవిధంగా రైల్వే కోడూరుదళితులసమస్యలుముఖ్యమంత్రిదృష్టికితీసుకెళ్లగా సానుకూ లంగా స్పందించారని పంతగాని నరసింహ ప్రసాద్ విలేకరులకు తెలిపారు.

